తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
11, జూన్, 2026

## మాటల మంత్రి కాదు

## చేతల మంత్రిని నిరూపించుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

- **మినీ క్రీడా ప్రాంగణానికి తన సొంత భూమిని రిజిస్ట్రేషన్ చేసిన మంత్రి జూపల్లి**
- **మాట ఇచ్చారు అమలు చేశారు**
- **సామాన్య వ్యక్తిగా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్ళిన మంత్రి జూపల్లి**



**వీపనగండ్ల, జూన్ 11(జనంసాక్షి):**
వీపనగండ్ల మండల కేంద్రంలోని 532 భూ సర్వే సంఖ్యలో నాలుగు ఎకరాల సొంత భూమిని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మినీ క్రీడా ప్రాంగణం కోసం వనపర్తి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించారు.మంత్రి జూపల్లి కృష్ణారావు గతంలో ఇచ్చినమాట ప్రకారం యువతి యువకుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని క్రీడలను ప్రోత్సహించే విధంగా సొంత భూమిని క్రీడా ప్రాంగణానికి ఇస్తానని మాట ఇచ్చి అమలు చేయడంతో మండల కేంద్ర యువతి యువకుల చిరకాల కోరిక నెరవేరినట్లు అనుకుంటున్నారు.మాటల మంత్రి కాదని మాట ఇచ్చాడు అంటే అమలు చేసి తీరుతారని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మనిషి ఆరోగ్యం చాలా ముఖ్యమైనదని మారుతున్న ఆహార అలవాట్లతో శరీరంలో ఇమ్యూనిటీ శక్తి తగ్గుతుందని, ప్రజలు యువతి,యువకులు ఉదయాన్నే వ్యాయామం, యోగ వంటి అలవాటు చేసుకోవడంతో ఆరోగ్యంగా ఉంటారని సలహా ఇచ్చారు. గ్రామీణ యువతీ యువకులలో క్రీడా నైపుణ్యం చాలా ఉంటుందని నైపుణ్యతను వెలికి తీయడానికి క్రీడలను దినచర్యలో భాగంగా చేసుకోవాలని సలహా ఇచ్చారు.త్వరలోనే స్థలంలో ప్రభుత్వ నిధులు విడుదల చేసి మినీ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తామని అన్నారు.భూమి రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహ ఉన్నారు.క్రీడా ప్రాంగణం కోసం సొంత భూమిని వితరణగా ఇచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు మండల కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి,ఉప సర్పంచ్ బాలపీరు, రైతు కిసాన్ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి,ముదిగొండ గోపి, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు పాము రాజశేఖర్,కావలి మహేష్,కావలి మహేష్,శివ, వెంకటయ్య,రఘు,క్రీడాకారులు, గ్రామ యువతీ యువకులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## మొక్కలు నాటి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సందేశం ఇచ్చిన ఈగల్ ఫోర్స్



**నారాయణపేట జిల్లా బ్యూరో జూన్ 10(జనంసాక్షి):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈగల్ ఫోర్స్ టీం, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అటవీశాఖ, వైద్యఆరోగ్య శాఖల సంయుక్త అధికారులు, విద్యార్థులు కలిసి నారాయణపేట జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరణలో బుధవారం మొక్కలు నాటే ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్ ,మత్తు పదార్థాల బారిన పడి అనంతరం డి-అడిక్షన్ సెంటర్ ద్వారా చికిత్స పొంది సాధారణ జీవితంలోకి తిరిగి వచ్చిన సుమారు 20 మంది యువకులతో కలిసి అధికారులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణతో పాటు మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పించారు.

**ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ..** యువత దేశ భవిష్యత్తు అని, అలాంటి యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఆరోగ్యకరమైన జీవనవిధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.డ్రగ్స్ నియంత్రణను తెలంగాణ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా తీసుకొని ఎన్ఫోర్స్మెంట్ అవగాహనతో డ్రగ్స్‌ను నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధికి కూడా తీవ్ర నష్టం కలిగిస్తుందని తెలిపారు. డి-అడిక్షన్ సెంటర్ ద్వారా చికిత్స పొంది తిరిగి సాధారణ జీవితంలోకి వచ్చిన యువకులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని, వారి అనుభవాలను ఇతరులతో పంచుకుని డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతిఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు మంచి అలవాట్లను పెంపొందించుకోవాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందించినట్లు తెలిపారు. యువత తమ శక్తి, సామర్థ్యాలను విద్య, ఉపాధి, క్రీడలు, సమాజ సేవ వంటి సానుకూల కార్యక్రమాల వైపు మళ్లించాలని సూచించారు.
డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసినా,ఎవరైనా మత్తు పదార్థాల విక్రయాలు లేదా వినియోగంలో పాల్గొంటున్నట్లు గమనించినా వెంటనే టోల్ ఫ్రీ 1908 లేదా డయల్ 100కి లేదా లోకల్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సీఐలు రామ్ లాల్, భగవంత్ రెడ్డి, సైదులు, ఆర్ఐ విజయ్ భాస్కర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, డా.సంపద కుమార్ సింగ్, డాక్టర్ కిరణ్ ప్రకాష్, ఆర్ ఎం ఓ రాఘవేందర్, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, నరేష్, ఆంజనేయులు, శివ శంకర్, శిరీష, ఈగల్ ఫోర్స్ టీం,అటవీశాఖ,వైద్యఆరోగ్యశాఖ అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన బృంగి రత్నమాల, ఆనంద్ కుమార్



**కల్వకుర్తిరూరల్, జూన్10, (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లాకలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ను పుష్పగుచ్ఛం ఇచ్చిశాలువా కప్పి మర్యాదపూర్వకంగా కలిసిన కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్.
ఈ సందర్భంగా కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధి కి సహకరించాలని కోరారు.


## జిల్లా పర్యాటక రంగ అభివృద్ధికి మంత్రి జూపల్లి, యాదాద్రి ఆలయ సి.ఈ.ఓ లను కలిసిన నరసింహ



**వీపనగండ్ల, జూన్ 11 (జనంసాక్షి):** మంగళవారం జిల్లా పర్యాటకరంగ అభివృద్ధి కోసం మంత్రి జూపల్లి నివాసంలో యాదాద్రి టెంపుల్ సీఈఓ డైరెక్టర్లను మర్యాదపూర్వకంగా జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ కలిశారు. జిల్లా పర్యాటక అధికారి నరసింహ ఈ సందర్భంగా మాట్లాడుతూ టూరిజం ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు పై మంత్రి జూపల్లి కృష్ణారావుతో అధికారుల భేటీ నిర్వహించినట్లు తెలిపారు. కొల్లాపూర్‌లో టూరిజం ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలనీ మంత్రి జూపల్లి ఆదేశించడంతో అధికారులు కొల్లాపూర్, సోమశిల, జటప్రోల్ లాంటి పర్యాటక ప్రాంతాలలో పర్యటిస్తారని అనుకూలమైన ప్రదేశంలో టూరిజం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## మానవతా విలువలను చాటి చెప్పిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

- **వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి దక్కిన అత్యున్నత రక్తదాత ప్రోత్సాహక పురస్కారం**
- **గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకునేందుకు ఆహ్వానం**



**వనపర్తి బ్యూరో, జూన్ 10 (జనంసాక్షి):** వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కి అత్యున్నత రక్తదాత ప్రోత్సాహక పురస్కారం లభించడం వనపర్తి జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.సమాజంలో స్వచ్ఛంద రక్తదానం పై అవగాహన కల్పిస్తూ, యువతను రక్తదానం వైపు ప్రోత్సహించడంలో ఎమ్మెల్యే చేసిన విశేషకృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న అనేక మంది రోగులకు ప్రాణదానంగా నిలిచే రక్తాన్ని అందించగలిగారు.రక్తదాన ఉద్యమాన్ని విజయవంతం చేయడంలో ఎమ్మెల్యే నాయకత్వం, యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు చేసిన కృషి విశేష ప్రశంసలు అందుకుంది.
ఈ నేపథ్యంలో గవర్నర్ చేతుల మీదుగా అత్యున్నత రక్తదాత ప్రోత్సాహక పురస్కారాన్ని అందుకోవాల్సిందిగా ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఆహ్వానం అందడం మరింత గర్వకారణంగా మారింది. మానవతా విలువలను చాటిచెప్పే ఈ గుర్తింపు వనపర్తి ప్రజలందరికీ ఆనందాన్ని కలిగిస్తుండగా, భవిష్యత్తులో కూడా రక్తదాన ఉద్యమాన్ని మరింత విస్తృతంగా కొనసాగిస్తూ ప్రాణాలను కాపాడే సేవా కార్యక్రమాలకు కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన, యువకులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాణ్యమైన విద్య-ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ

- **ప్రిన్సిపాల్ శ్రీలతరెడ్డి**



**మల్దకల్, జూన్ 10 (జనంసాక్షి):** మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను ప్రిన్సిపాల్ శ్రీలతరెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్య అభ్యసించడానికి విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను ఇవ్వడం జరిగిందని,అనుభవమైన అధ్యాపకుల ద్వారా విద్యార్థులకు బోధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశాలమైన,ఆహ్లాదకరమైన వాతావరణంతో కూడిన తరగతి గదులు బోధనలో నైపుణ్యతను పెంచడం కోసం,విద్యార్థులకు ఆసక్తి పెంచడం కోసం గ్రీన్ బోర్డులు,డిజిటల్ టీవీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండడం కోసం శుభ్రమైన త్రాగునీటి సౌకర్యంతో పాటు శుభ్రమైన టాయిలెట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.విద్యార్థుల మానసిక నైపుణ్యాన్ని శారీరక నైపుణ్యాన్ని పెంచడం కోసం ప్రతి రోజు యోగ,క్రీడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి మంచి ఫలితాలు పొందాలన్నారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పొంది పై సౌకర్యాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహులు,రామాంజనేయులుగౌడ్, భాగ్యలక్ష్మి,గోవర్ధన్ శెట్టి, మాధురి,రాఘవేంద్ర, శ్రీకాంత్,సుధాకర్, రంగస్వామి,ఇఫ్తికర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వార్డు సభల ద్వారా పట్టణ అభివృద్ధి

**- మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీరాజు యాదవ్**



**నర్సాపూర్ జూన్ 10 (జనంసాక్షి) :** ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డు సభల ద్వారా పట్టణ అభివృద్ధి జరుగుతుందని మునిసిపల్ చైర్ పర్సన్ లక్ష్మీరాజు యాదవ్ అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జూన్ 4 నుండి 10 వరకు పాలక సంఘం నర్సాపూర్ పరిధిలోని అన్ని వార్డులలో దశలవారీగా వార్డు సభలు నిర్వహించడం జరిగిందని అన్నారు. వార్డు సభల ద్వారా వార్డులోని సమస్యలను తెలుసుకోవడం జరిగిందని వాటిని త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. పట్టణంలోని సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాయికుమార్ మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ కౌన్సిలర్లు శ్రీకాంత్ లలిత బిక్షపతి సునీత బాల్ రెడ్డి మోఇజద్దీన్ మున్సిపల్ అధికారులు మున్సిపల్ సిబ్బంది సంబంధిత వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# డిఈఓను కలిసిన తుపాకీ అనంత కిషన్

**- వాసవి మాత ఆలయ కమిటీ సభ్యులు**



**సంగారెడ్డి టౌన్ జూన్ 10 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా రోహిణి నియమితులైన సందర్భంగా బుధవారం తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుపాకీ అనంత కిషన్ వాసవి మాత ఆలయ కమిటీ సభ్యులు, సంగారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాకు మంచి విద్య ను అందించే దిశగా విధులు నిర్వహించి విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్, సంఘం ప్రధాన కార్యదర్శి నామా భాస్కర్ గుప్తా, జిల్లా పరిశ్రమల శాఖ సూపరిండెంట్ ఇరుకుల ప్రదీప్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పట్టణంలోని 5వ వార్డు వార్డు గాంధీనగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్

**ప్రజా-పోలీసు సంబంధాల బలోపేతానికి కమ్యూనిటీ పోలీసింగ్ - సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి - 45 వాహనాలు తాత్కాలిక సీజ్**
**- సైబర్ నేరాలు, పోక్సో చట్టంపై అవగాహన కల్పించిన అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్**

**మెదక్ జూన్10 (జనంసాక్షి):** ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం, నేరాల నియంత్రణ లక్ష్యంగా మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 70 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీల సందర్భంగా సరైన పత్రాలు లేని 45 వాహనాలను తాత్కాలికంగా సీజ్ చేశారు. సంబంధిత వాహన యజమానులు అవసరమైన పత్రాలు సమర్పించి తమ వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు.

ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన, ప్రజల రక్షణ, భద్రతాభావం కల్పించడంలో భాగంగానే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాంతాల్లో కొత్త వ్యక్తులు లేదా నేరచరిత్ర కలిగిన వ్యక్తులు ఆశ్రయం పొందుతున్నారా అనే విషయాలను గుర్తించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అద్దెకు ఇల్లు తీసుకోవడానికి వస్తే వారి పూర్తి వివరాలు సేకరించడంతో పాటు ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారనే నమ్మకాన్ని పెంపొందించడం, ప్రజా–పోలీసు సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా డిజిటల్ అరెస్ట్, ఫోన్ కాల్ బ్లాక్‌మెయిల్, ఓటీపీ మోసాలు, పార్ట్‌టైమ్ జాబ్ ఫ్రాడ్స్, ఫేక్ లింకుల ద్వారా జరిగే సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద కాల్స్, సందేశాలకు స్పందించకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.



ఈ తనిఖీల సందర్భంగా జూబి స్నిఫర్ డాగ్‌తో పాటు పోర్టబుల్ ఫింగర్‌ప్రింట్ డివైస్‌లను వినియోగించినట్లు అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడం, వారి వివరాలను ధృవీకరించడం, నేరస్తులను గుర్తించడంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తున్నామని చెప్పారు. అలాగే 18 సంవత్సరాలు నిండని బాలికను వివాహం చేసుకోవడం, ఆమె అంగీకారం తెలిపినా కూడా చట్టం దృష్టిలో అది తీవ్రమైన నేరమని పేర్కొన్నారు. ప్రేమ పేరుతో మైనర్ బాలికను తీసుకువెళ్లడం, ప్రలోభపెట్టడం వంటి చర్యలు కూడా తీవ్రమైన నేరాల కింద పరిగణించబడతాయని హెచ్చరించారు. బాలల రక్షణ కోసం పోక్సో చట్టం కఠినంగా అమలవుతోందని తెలిపారు. వాహనాల కొనుగోలు సమయంలో అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించాలని, ఆర్సీని తప్పనిసరిగా తమ పేరుపై బదిలీ చేసుకోవాలని సూచించారు. వాహనంపై ఫైనాన్స్ లేదా ఇతర బకాయిలు ఉన్నాయో లేదో నిర్ధారించుకున్న తర్వాతే కొనుగోలు చేయాలని అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, సీఐ లు మహేష్, రాజశేఖర్ రెడ్డి, జర్జ్, ఎసై లు, సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన

**- పట్లూరి రోజా నాగరాజ్ గౌడ్**

**సదాశివపేట, జూన్ 10 (జనంసాక్షి):** పట్టణ ప్రజల దేనికైనా తక్షణ పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళికను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని 19వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పట్లూరి రోజా నాగరాజ్ గౌడ్ అన్నారు. గురువారం 19వ వార్డులో కౌన్సిలర్ పట్లూరి రోజా నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి,మున్సిపల్ కమిషనర్ శివాజీ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రజలు తమ వార్డులోని ప్రతి ఒక్క సమస్యను మున్సిపల్ అధికారులు దృష్టికి తీసుకురావాలని, సంబంధిత వార్డు అధికారులకు లిఖిత పూర్వకంగా దరఖాస్తులు అందించాలని సూచించారు. అనంతరం వార్డు కౌన్సిలర్ పట్లూరి రోజా నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ వార్డులో నెలకొన్న డ్రైనేజీ, త్రాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి సభ ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా ఓటర్ మ్యాపింగ్ ప్రతిఒక్కరూ నమోదు చేసుకోవాలని కోరారు. వార్డు అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులను స్వీకరించాలని కోరారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మునిపల్లి సత్య నారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పట్లూరి నాగరాజు గౌడ్, ఆకుల శోభా, ఆర్పీలు, ఓబీలు, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంబించిన వ్యవసాయ అధికారి రాంప్రసాద్



**టేక్మాల్, జూన్ 10 (జనంసాక్షి):** టేక్మాల్ రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం సీఈఓ వెంకటేశం, అధ్యక్షులు మొగులయ్య ఆధ్వర్యంలో పాల్వంచ చౌరస్తాలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ సత్య నారాయణ, గ్రామ సర్పంచ్ రుక్మిణి బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ యూసుఫ్, టేక్మాల్ సర్పంచ్ సుధాకర్, మాజీ మండల కో ఆప్షన్ మజార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని రైతులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర 3699 రూపాయలకు కొనుగోలు చేస్తారన్నారు. రైతులు టోకెన్ల ప్రకారం జొన్నల కొనుగోలు జరుపుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కోనుగోలు కేంద్రం సజావుగా జరిగేలా సహకరించాలని కోరారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**- 100కు పైగా పరీక్షలు 27 మందికి ఆపరేషన్ల కోసం ఏర్పాట్లు**

**న్యాల్‌కల్, జూన్ 10, (జనంసాక్షి):** మండలంలోని గుంజేట్టి గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. బుధవారం జేకె స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ చైర్మన్, గ్రామ సర్పంచ్ దేశెట్టి పాటిల్ అధ్యక్షతన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బీదర్ పట్టణంలోని..' మేఘూర కంటి ఆసుపత్రి" వైద్య బృందం శిబిరానికి హాజరై అవసరమైన పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు నిర్వహించిన శిబిరానికి గ్రామానికి చెందిన దాదాపు 100కు పైగా గ్రామస్తులు శిబిరానికి తరలివచ్చి పరీక్షలు నిర్వహించుకున్నారు. 38 గురికి ఉచితంగా అద్దాలను పంపిణీ చేశారు. కంటి చూపు లోపమున్న 27 గురికి అతి త్వరలోనే ఉచితంగా ఆపరేషన్లను చేపట్టనున్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సచిన్, సిబ్బంది గోవింద్, నకుల్, సాయి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.



# టేకూర్‌లో శ్రీ శక్తి భవన నిర్మాణానికి భూమిపూజ



**న్యాల్‌కల్, జూన్ 10,(జనంసాక్షి):** మండలంలోని టేకూర్ గ్రామంలో బుధవారం శ్రీ శక్తి భవన నిర్మాణం కోసం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. "ప్రజా పాలన / ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ సంగీత పనులను ప్రారంభించారు. జాతీయ ఉపాధిహామీ పథకం నిధులు రూ:10 లక్షలతో పనులను చేపట్టనున్నారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా గ్రామ సభను ఏర్పాటు చేశారు. పలు అభివృద్ధి పనులు, సమస్యలపై సభలో సమీక్షించారు. కార్యక్రమంలో ఏపీఓ రంగారావు, కార్యదర్శి రజిని, రజనీకాంత్, ఐకెపి సిబ్బంది పుండరీకం, ఆరోగ్య సిబ్బంది శాంతాబాయి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీని ఆదర్శంగా దిద్దుతాం..

**- మంగల్ పేట నుంచి శివాజీ చౌక్ వరకు రోడ్డు విస్తరణ**

**- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్, జూన్ 10 (జనంసాక్షి):** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని 9వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇందులో భాగంగా పట్టణంలో లింకు రోడ్డు లను కలిపే రింగు రోడ్డు , బైపాస్ రోడ్డు నిర్మాణాలతో పాటు, త్వరలోనే మంగల్ పేట్ నుంచి శివాజీ చౌక్ వరకు రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ఈ మార్గానికి సంబంధించిన రోడ్డు విస్తరణ మార్కింగ్ పనులు విజయవంతంగా పూర్తయ్యాయని, త్వరలోనే అత్యాధునిక రోడ్డు అంతర్గత డ్రైనేజీ పనులను రూపుదిద్దబోతున్నామని ఆయన వెల్లడించారు.

పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు మున్సిపల్ పరిధిలో త్వరలోనే ఒక అద్భుతమైన 'అర్బన్ ఫారెస్ట్ పార్క్'ను ఏర్పాటు చేయబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వార్డుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందుతున్నాయని, లబ్ధిదారులకు ఎల్లప్పుడూ న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనందున ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇండ్లల్లోని తడి, పొడి చెత్తను ఎక్కడపడితే అక్కడ రోడ్లపై వేయకుండా, మున్సిపాలిటీకి సంబంధించిన చెత్త సేకరణ వాహనాల్లో మాత్రమే వేసి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అధికారులు సైతం వార్డుల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాస్పురి ప్రశాంతి , ఖేడ్ ఎస్సై శ్రీశైలం, బి రాజు, రుక్మిణి గోపాల్ రెడ్డి, షారుఖాన్, మున్సిపల్ కౌన్సిలర్లు, ముంతాజ్ సెట్,మోహిద్,శెట్టి శంకర్ మున్సిపల్ కో ఆప్షన్ శెట్టి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ లక్ష్యంగా నిరంతరం పనిచేసే వ్యక్తి కంఠరెడ్డి తిరుపతి రెడ్డి



**చేగుంట, జూన్ 10 (జనంసాక్షి):** మండల కేంద్రంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర నాయకుడు తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, స్థానిక అనంత పద్మనాభ స్వామి దేవాలయం నుండి మెదక్ చేగుంట రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సమీపంలో కేక్‌కట్ చేసి సంబరాలను ఘనంగా నిర్వహించారు. టపాకాయలు కాలుస్తూ నాయకులు కార్యకర్తలు అభిమానులు సంబరాలలో మునిగి తేరారు, కేక్‌కట్ చేసే ఒకరికొకరు తినిపించుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఇన్చార్జ్ కంఠరెడ్డి తిరుపతిరెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కల్పించాలని ముందు ముందు మరింత ఉన్నత పదవులు అధిరోహించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు భగవంతున్నీ కోరుకుంటున్నట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్న ఆయన యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.

సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండి సేవలు అందిస్తూ, పేద ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, సొసైటీ చైర్మన్ అంజిరెడ్డి, సర్పంచ్ లు చిలుక నాగరాజ్, నరేష్, మహిపాల్ రెడ్డితోపాటు వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు డిక్రీ బ్రేక్ చేస్తూ జేసీబీతో అక్రమ మైనింగ్

**- ఒకే కుటుంబానికి 3 అసైన్డ్ పట్టాలు**





**కౌడిపల్లి, జూన్ 10, (జనంసాక్షి):** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం వెల్మకన్న గ్రామంలోని సర్వే నెం.447/1/1 కి తేదీ.16-02-2026 న పర్మినెంట్ ఇంజక్షన్ డిక్రీ ఇచ్చి భూమి స్వరూపం మార్చరాదని ఆర్డర్ ఇచ్చిందని మాజీ సర్పంచ్ రాజేందర్ అన్నారు. అయినా డిక్రీ హోల్డర్ మోతీలాల్ గౌడ్, 10-06-2026 ఉదయం 11:21కి JCBతో రాళ్లు, మొక్కలు తవ్వి కోర్టు ఆజ్ఞ ఉల్లంఘించారన్నారు. సర్వే నెం.447/1/1 అసైన్డ్ భూమి. ఒకే కుటుంబానికి 3 పట్టాలు ఇవ్వడం చట్ట విరుద్ధం. RTI వివరాల ప్రకారం మోతీలాల్ గౌడ్, కుటుంబానికి 1986, 1991, 2009లలో 3 పట్టాలు ఇచ్చారు. గతంలో చెట్లు తొలగించగా ఫారెస్ట్ శాఖ రూ.3000/- చలానా వేసింది అన్నారు.

కలెక్టర్, DMGO, మైనింగ్ AD, DFO, SP గార్లు వెంటనే JCB సీజ్ చేసి, అక్రమ పట్టాలు రద్దు చేసి, అక్రమ మైనింగ్ పై కేసు పెట్టాలని వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్ అన్నారు. ఒకే కుటుంబానికి 3 అసైన్డ్ పట్టాలు - చట్ట విరుద్ధం అని కోర్టు పర్మినెంట్ డిక్రీ ఉన్నా కూడా జీజదీతో చెట్లను రాళ్లను తొలగించడం నేరమని రాజేందర్, అన్నారు. వెల్మకన్న గ్రామస్తులు రాకేష్, అశోక్, యేసు, వినోద్, సామెల్, రాజు, లక్ష్మణ్, తోపాటు గ్రామస్తులు జెసిబితో చదును చేస్తున్నది చూసి గ్రామస్తులు వెళ్లి అడ్డుకున్నారు

# చేర్యాల మున్సిపాలిటీలో స్పెషల్ శానిటేషన్



**చేర్యాల, జూన్ 10 (జనంసాక్షి):** చేర్యాల మున్సిపాలిటీలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం మున్సిపాలిటీలో అన్ని వార్డులలో స్పెషల్ శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోనీ వార్డులలో మోరీలను తీయడం,రోడ్లు ఉడిపించుట, ట్యాంకులను కడిగిచడం, చెత్తను తీసివేయడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్,వార్డ్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కమిషనర్ నాగేందర్, మేనేజర్ ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్లు కృష్ణ, మహే జియా సుల్తానా మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# మనస్థాపంతో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య



**పాపన్నపేట, జూన్ 10 (జనంసాక్షి):** మనస్థాపంతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,కుటింబీకుల సమాచారం మేరకు .. పొడ్చన్ పల్లి తండాకు చెందిన కేతావత్ శ్రీను నాయక్ (28) ఓ ప్రైవేట్ పెట్రోల్ పంపులో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా అదే గ్రామానికి చెందిన కేతావత్ నిఖిత తో ఐదు సంవత్సరాల క్రితం వివాహం చేయగా ఇరువురు మగ సంతానం కలిగారు. ఆర్థిక ఇబ్బందులతో తరుచూ భార్య భర్తల మధ్య గొడవ జరుగుతుండేవి. మంగళవారం శ్రీను విధులు ముగించుకొని ఇంటికి రాగా భార్యతో గొడవ జరిగింది. ఈ విషయమై అతడు గ్రామ పెద్దలకు చెప్పడంతో వారు ఇరువురిని పిలిపించి.నచ్చజెప్పి పంపించి వేశారు. సాయంత్రం మళ్ళీ వారి మధ్య గొడవ చోటు చేసుకోవడంతో తీవ్ర మనోవేదనకు గురైన శ్రీను నాయక్ వ్యవసాయ క్షేత్రంలో చెట్టుకు ఊరి వేసుకొని మృతి చెందాడు. మృతుడి తల్లి దేవ్లీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

# మహిళా రైతు ఆత్మహత్యాయత్నం..



**నర్సాపూర్ జూన్ 10 (జనంసాక్షి):** తన భూమి హద్దులు స్పష్టంగా చూపించలేదని ఆరోపించి మహిళ రైతు పెట్రోల్ డబ్బాతో ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించింది. ఈ ఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ ఆర్డిఓ కార్యాలయంలో బుధవారం చోటుచేసుకుంది. బాదితూరాలి కథనం ప్రకారం శివంపేట్ మండలంలోని దొంతి గ్రామంలో 234 సర్వే నెంబర్‌లో మహిళా రైతుకు 1.24 గంటల భూమి ఉంది ఈ భూమికి రెండేళ్ల క్రితం సర్వే నిర్వహించిన హద్దులను స్పష్టంగా చూపించలేదు. పలుమార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన పరిష్కారం కాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించింది. దీంతో అధికారులు ఆమెను అడ్డుకొని విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కళ్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**టేక్మాల్, జూన్ 10 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషితో టేక్మాల్ మండలాని 41 కళ్యాణలక్ష్మి, 39 సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు అయ్యాయని బుధవారం తహసిల్దార్ తులసిరామ్ అన్నారు. టేక్మాల్ మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ సుధాకర్, జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కుసంగి గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్,మాజీ కో ఆప్షన్ సభ్యులు,మెదక్ మైనార్టీ చైర్మన్ మజర్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు ఆకులపల్లి పాపయ్య,పులి సత్యం, మండల ఎస్టి సెల్ అధ్యక్షులు సేవాలాల్, వివిధ గ్రామ సర్పంచుల అవినాష్, ఇర్షద్,మండల నాయకులు చంద్రయ్య,బాల్ రెడ్డి,లక్ష్మణ్, సామెల్, సిద్దు, సుబ్బారావు, నాగయ్య, మల్లేశం, ప్రవీణ్, మహేష్, శ్రీకాంత్,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా ఆశీర్వాదం తీసుకున్న యూత్ నాయకుడు



**చేర్యాల, జూన్ 10 (జనంసాక్షి):** తన పుట్టిన రోజు సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల మాజీ అధ్యక్షుడు శివగారి అంజయ్య బుధవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నాడు. అనంతరం ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థాన మాజీ డైరెక్టర్ చింతల పర్శరాములు, చేర్యాల టౌన్ యూత్ మాజీ అధ్యక్షుడు యాట బిక్షపతి, పచ్చిమడ్ల సతీష్ (బాచి), పులన్నగారి రాజు, ఎరోళ్ళ పర్శరాములు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ దుకాణాల్లో తాసిల్దార్ ఏవో ఎస్సై సంయుక్త తనిఖీలు



**ఉప్పునుంతల (జనంసాక్షి):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉప్పు నుంతల మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ ట్రేడర్స్‌లో తహసిల్దార్ సునీత, ఎస్సై మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి కోర్ర రమేష్ నాయక్ తెలిపారు. విత్తనాలు ఎరువుల నిల్వలు, లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, విక్రయ రికార్డులు, ధరల పట్టికలు బిల్లుల జారీ విధానాన్ని వారు పరిశీలించారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్పుట్లు మాత్రమే విక్రయించాలని ప్రతి విక్రయానికి తప్పనిసరిగా రైతులకు బిల్లులు జారీ చేయాలని దుకాణ నిర్వాహకులకు వారు సూచించారు. అనుమతి లేని విత్తనాలు, ఎరువులు విక్రయించరాదని వ్యవసాయ శాఖ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని వారు తెలిపారు. నిబంధన ఉల్లంఘనకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని రైతులకు విజ్ఞప్తి చేశారు

## ప్రధాని నరేంద్ర మోడీ పాలనతోనే దేశం అభివృద్ధి



**తెలకపల్లి, జూన్ 10 (జనంసాక్షి):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలోనే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని బిజెపి మండల అధ్యక్షులు చిన్నారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రిగా ఎన్నికైన నరేంద్ర మోడీ, మాజీ ప్రధాని పండిత్ జోహార్ లాల్ నెహ్రూ పరిపాలన కాలనీ అధిగమించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అతినారపు వెంకటేష్, రాజు, సీనియర్ నాయకులు కృష్ణయ్య, గుంటూరు రాముడు, భాషమోని రమేష్, కనుక రమేష్, భాను గౌడ్ శివ, శ్రీను పూరి పర్వతాల్, భక్తతుకారం, అర్చకులు ఉమాపతి పాల్గొన్నారు.

## నేడు తగిండిలో ఉచిత కంటి వైద్య శిబిరం



**కృష్ణ, జూన్ 10 (జనంసాక్షి):** కృష్ణ మండలం తంగిడి గ్రామంలో 11వ తేదీ గురువారం వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి, తంగేడి గ్రామ సర్పంచ్, కృష్ణా మండలం కాంగ్రెస్ నాయకుల సహకారంతో పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో తంగిడి గ్రామశీ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి వ్యవస్థాపకులు అల్కూరి రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణ మండలంలోని తంగిడి, ఐనపూర్, కుసుమూర్తి, చేగుంట పరిసర ప్రాంతాల ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి సమస్యలున్న వారికి వైద్యు లు సూచించిన మేరకు ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించడంతోపాటు ఉచిత భోజన, రవాణా ఖర్చులు, ఉచిత మందులను సైతం అందజేయడం జరుగుతుందని అన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వెల్దండలో నిరుద్యోగ యువతకు భరోసా.. ఐక్యత ఫౌండేషన్



**వెల్దండ, జూన్ 10 (జనంసాక్షి) :** వెల్దండ మండల, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న సుంకిరెడ్డి ఉచిత పోలీస్ శిక్షణ కేంద్రంలో బుధవారం ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి చేతుల మీదుగా అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుంకిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ..ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే కేవలం కోరిక ఉంటే సరిపోదని, దానికి అనుగుణంగా కష్టపడే తత్వం, స్పష్టమైన లక్ష్యం, నిరంతర సాధన అవసరమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల యువతకు ప్రతిభ ఉన్నప్పటికీ సరైన అవకాశాలు, శిక్షణ అందుబాటులో లేక వెనుకబడుతున్నారని పేర్కొన్నారు. అలాంటి యువతకు తోడ్పాటుగా నిలవాలనే ఆలోచనతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు ఉచిత పోలీస్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, నాణ్యమైన కోచింగ్‌తో పాటు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను కూడా ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. జీవితంలో ఒక్క అవకాశం మీ భవిష్యత్తును మార్చగలదు, మీ ముందున్న ఈ అవకాశాన్ని వృథా చేసుకోకుండా, ప్రతిరోజూ ఒక అడుగు ముందుకు వేస్తూ లక్ష్యసాధన కోసం శ్రమించండి, కష్టానికి ప్రత్యామ్నాయం లేదన్నారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేపడుతున్న సేవా కార్యక్రమాలు యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఐక్యత ఫౌండేషన్ ద్వారా గ్రామీణ యువత అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. విద్యార్థులు మాట్లాడుతూ.. ఉచితంగా పోలీస్ శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్ అందించడం తమలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగ సాధనలో ముందుకు సాగే ధైర్యాన్ని కల్పించిందని చెప్పారు. ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాల ఆశయాలను నెరవేర్చుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుల బృందం, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గత పాలకులతో.. ఖజానా ఖాళీ

**- మళ్లీ అభివృద్ధిని ప్రశ్నిస్తున్నారు**
**- మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్**



**పెబ్బేరు, జూన్ 10 (జనంసాక్షి):** గత పాలకులతోనే ప్రధాన కాళీ అయిందని స్థానిక మున్సిపల్ చైర్మన్ ఆరోపించారు. బుధవారం పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 10,11,12 వార్డులలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అధ్యక్షత వహించగా, అది నువ్వు కలెక్టర్ కిమ్యా నాయక్ పాల్గొన్నారు. సమాజంలో టిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేయగా, మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, సమయం పడుతుందన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ ఇరువురి వాదనలకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయని ఇది ఓర్వలేని ప్రతిపక్షాలు ఆందోళన చేయడం విడ్డూరం అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, సుమిత్ర ఎల్లారెడ్డి మార్కెట్ చైర్మన్ ప్రమోదిని వైస్ చైర్మన్ రెడ్డి, కౌన్సిలర్లు పర్వీనా షకీల్,, సౌజన్య దిలీప్ రెడ్డి, మన్యం కర్ణశ్రీ సాయినాథ్, హరిశంకర్ నాయుడు, జిల్లా ఉన్నతాధికారులు, తాసిల్దార్ వెంకటేశ్వర రెడ్డి, ఎస్సై వెంకటేష్ గౌడ్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ నేత్రదాన దినోత్సవం




**నాగర్ కర్నూల్, జూన్ 10 (జనంసాక్షి):** 365 రోజులు 365 కార్యక్రమాలలో భాగంగా 161 వ రోజు, 10-6 -2026 న ప్రపంచ నేత్రదాన దినోత్సవ సందర్భంగా నాగర్ కర్నూల్ మెడికల్ కాలేజీలో నేత్రదాన అవగాహన సదస్సు కంటి పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లాస్మేట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్ మాట్లాడుతూ, క్లాస్మేట్ క్లబ్ లక్ష్యాన్ని క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించడం జరిగింది. నేత్రదానం చేస్తే ఆ మనిషి ఒకరి నుండి ఒకరి ద్వారా ఎల్లప్పుడూ భూమిపై నివసించినట్లుగానే భావించడం జరుగుతుంది. మరొకరికి ప్రపంచాన్ని చూపినట్లు అవుతుంది కాబట్టి ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయాలని ఈ సందర్భంగా వాస రాఘవేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుష్మ మాట్లాడుతూ, కంటి ఆరోగ్యం మరియు విటమిన్ ఏ గురించి వివరించడం జరిగింది. ముఖ్యంగా మామిడి పండు క్యారెట్ పాపాయ వంటి వాటిలోూా విటమిన్ ఎక్కువగా ఉంటుందాని వీటిని వీలైనంత ఎక్కువగా తీసుకోవడం మంచిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ విద్యార్థులు రామానుజన్, దీపిక, ముద్రా క్లాస్మేట్ క్లబ్ సభ్యులు పోల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వేరో నెట్వర్క్ ఆధ్వర్యంలో ఎస్సైకి ఘన సన్మానం

**- జిల్లా కోశాధికారి భారీగారి పరమేశ్వర్**



**తెలకపల్లి, జూన్ 10 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని నూతనంగా వచ్చిన ఎస్ఐ ఎం రమేష్‌కు బుధవారం స్వేరో నాగర్ కర్నూల్ జిల్లా కోశాధికారి భారీగారి పరమేశ్వర్ ఆధ్వర్యంలో ఎస్ఐని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో మా స్వేరో తరపున అందుబాటులో ఉండి సమాచారం ఇవ్వన్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సైకి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశా రు. ఈ కార్యక్రమంలో స్వేరో నాగర్ కర్నూల్ జిల్లా నెట్వర్క్ కోశాధికారి భారీగారి పరమేశ్వర్ తో పాటు సీనియర్ నాయకులు దర్శనం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల స్వయం ఉపాధి కోర్సుల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**- ఈనెల 25 నుంచి సెట్విన్ నూతన బ్యాచ్ ప్రారంభం**



**మక్తల్, జూన్ 10 (జనంసాక్షి) :** మఖ్తల్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న సెట్విన్ – సాంకేతిక శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి కోసం వివిధ కోర్సుల్లో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి ఉన్న యువతులు, మహిళలు సెట్విన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ విజయ్ కుమార్ సూచించారు. సెట్విన్ లో టైలరింగ్, బ్యుటీషియన్, మగ్గం వర్క్ జర్దోసి, కంప్యూటర్ ట్రైనింగ్ విభాగాల్లో శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. టెన్త్ క్లాస్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో ఆఫీసుకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థులు ఎంపిక



**తెలకపల్లి, జూన్ 10 (జనంసాక్షి):** ఈనెల 24న నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి సెలక్షన్ లో మండల పరిధిలోని ఆలేరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని జయశ్రీ అండర్ 16 సంవత్సరాల బాలిక విభాగంలో లాంగ్ జంప్ లో ప్రతిభ కనబరిచింది, మరియు పదవ తరగతి చదువుతున్న ఎల్ల స్వామి అండర్ 16 సంవత్సరాల బాలుర విభాగంలో లాంగ్ జంప్ లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నరహరి బుధవారం తెలిపారు. అనంతరం సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 11 నుంచి 12 వరకు హైదరాబాదులోనే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సింథటిక్ ట్రాక్ లో పాల్గొంటున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ ఏ, బాలయ్య తెలిపారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు మరియు గ్రామ సర్పంచి, తగిలి ఆనందు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అమృతమ్మ గ్రామ పెద్దలు వీరుని అభినందించారు.

## ఇక అన్ని ధ్రువపత్రాలు మి సేవలోనే

- నేరుగా మిసేవలో దరఖాస్తులు.. ఎలాంటి జిరాక్స్ పత్రాలు అవసరం లేదు
- తహశీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులు ఆన్లైన్‌లోనే నిర్ధారిస్తే చాలు
- మీసేవ జిల్లా మేనేజర్ చంద్రశేఖర్ రెడ్డి



**ఖిల్లా ఘనపురం, జూన్10, (జనంసాక్షి):** ఎలాంటి నకలు పత్రాలు అవసరం లేకుండ నేరుగా ఏదైనా ధృవీకరణ పత్రం కోసం మీ సేవలో వర్జినల్ పత్రాల తో దరఖాస్తు చేసుకుంటే నేరుగా మండల తహసిల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులు వారి యొక్క పోర్టల్ చెక్ చేసి ఆప్రోజల్ చేస్తే సంబంధిత అభ్యర్థుల చారవాణి ద్వారా సమాచారం రావడం జరిగింది అని పత్రాలు రెడీ అవుతాయని జిరాక్స్ లతో ఇలాంటి పనిలేదని దీనివల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీసేవ సెంటర్ల యాజమానుల సమావేశంలో జిల్లా మీసేవ మేనేజర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు ఆయన మాట్లాడుతూ,, ఈ ఏడాది మార్చిలో రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయం సి. సి. ఎల్.ద్వారా జి. ఓ .విడుదల చేయడం జరిగింది. మీ సేవ కేంద్రాల ద్వారా నకలు లతో పని లేకుండా ప్రజలు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగకుండా కేవలం మీ సేవ లోనే అన్ని రకాల పత్రాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు అని దీని వల్ల దరఖాస్తు చేసుకునే వారికి కాస్త ఉపశమనం దొరికినట్లే అని కావున మీ సేవలో వివిధ ధృవీకరణ పాత్రల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇక నుండి అన్ని సేవల కోసం మీసేవలోనే దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## కంది విత్తనాల సరఫరా...

**గుండుమాల్, జూన్ 10 (జనంసాక్షి):** గుండుమాల్ రైతువేదిక కార్యాలయంలో రైతుల సౌకర్యార్థం కంది విత్తనాలు అందుబాటులో ఉంచబడినవి. విత్తనాల వివరాలు మరియు ధరలు కంది పి ఆర్ జి 176 రకం 4 కిలోల బస్తా కు 400 రూపాయలు, రెండవ రకం కంది ఎల్ ఆర్ జి 133 రకం 4 కిలోల బస్తాకు 300 రూపాయలు, ఈ విత్తనాలు పొందుటకు రైతులు తమ పట్టా పాస్ బుక్ మరియు ఆధార్ కార్డ్ జిరాక్స్ సమర్పించవలెను. అర్హత కలిగిన రైతులు గుండుమాల్ రైతు వేదికను సంప్రదించి విత్తనాలు పొందగలరని గుండుమాల్ వ్యవసాయ అధికారి రేష్మారెడ్డి తెలియజేయడమైనది.

## సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం




**వడ్డేపల్లి, జూన్ 10 (జనంసాక్షి):** వడ్డేపల్లి మున్సిపాలిటీలో నెలకొన్న ఆయా సమస్యలను పరిష్కారం చేసుకునేందుకు ప్రజలు కూడా అధికారులతో భాగస్వామ్యం కావాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల అన్నారు ప్రత్యేక వార్డు సభలో భాగంగా బుధవారం రోజు శాంతినగర్ లోని రామాలయం దగ్గర 9, 10 వార్డులకు ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు ఈ సందర్భంగా పలు సమస్యలను స్థానికులు అడిగి తెలుసుకున్నారు కరెంటు సమస్య నిత్యం మున్సిపాలిటీ ప్రజలను వేధిస్తుందని గంటలో ఐదు నుండి పది సార్లు కరెంట్ కటింగ్ ఉంటుందని స్థానికులు తెలిపారు ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వర్షపు నీరు మోకాళ్ళ లోతు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారుతుందని అలాంటి ఇబ్బందికర రోడ్లపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరారు రాత్రి సమయాల్లో కరెంటు కోతలు లేకుండా చూడాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అశోక్ రెడ్డి కౌన్సిలర్లు సూరి తిమ్మప్ప కోఆప్షన్ సభ్యుడు మాలిక్ శ్రీరామ్ పాల్గొన్నారు

## కార్యదర్శికి ఘన వీడ్కోలు..

- భావోద్వేగంగా వీడ్కోలు పలికిన గ్రామస్తులు
- ఆరేళ్ల సేవలను గుర్తుచేసుకుని ప్రశంసల జల్లు



**మహమ్మదాబాద్, జూన్10 (జనంసాక్షి):** మండలంలోని గాధిర్యాల్ గ్రామంలో ఆరు సంవత్సరాలపాటు సేవలందించి ఇటీవల బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి హాజీకి గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఘనంగా వీడ్కోలు పలికారు.బుధవారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో సాగింది.గ్రామ పెద్దలు,వార్డు సభ్యులు,యువకులు,మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యదర్శి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పి. వెంకట్రామిరెడ్డి,ఉప సర్పంచ్ ఈ.హన్మంత్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ బి.రామకృష్ణ,ఉపాధ్యాయుడు ఎస్.వెంకటయ్య,అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు జి.చంద్రయ్య తదితరులు మాట్లాడుతూ..హాజీ గ్రామంలో విధులు నిర్వహించిన కాలంలో ప్రజల సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు.ఒక అధికారిగా కాకుండా గ్రామప్రజలను తన సొంత కుటుంబ సభ్యుల్లా భావించి సేవలం దించారని కొనియాడారు.గ్రామాభివృద్ధి,పారిశుద్ధ్యం,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయమని అన్నారు.గ్రామ ప్రజలతో ఎల్లప్పుడూ సత్సంబంధాలు కొనసాగిస్తూ అందరికీ అందుబాటులో ఉండేవారని గుర్తు చేసుకున్నారు.ఎక్కడ విధులు నిర్వహించినా,అదే సేవాభావంతో ప్రజలకు అండగా నిలుస్తారని విశ్వాసం వ్యక్తంచేశారు. తాను బదిలీ అయినప్పటికీ గ్రామంతో ఉన్న అనుబంధం ఎప్పటికీ కొనసాగు తుందని భావోద్వేగంగా చెప్పారు. అనంతరం గ్రామస్తులు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి కార్యదర్శి హాజీని సన్మానించారు. కార్యక్రమంలో ఏఈఓ ముతీమ్,గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ,మాజీ సర్పంచ్ పి వెంకటరామిరెడ్డి, ఉప సర్పంచ్ ఇ హన్మంత్ గౌడ్,వార్డు మెంబర్ టి.భాగ్యలక్ష్మి, జి పాండు, ఏ లక్ష్మయ్య,మాజీ ఉప సర్పంచ్, బిరామకృష్ణ,అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ జి చంద్రయ్య,బచ్చనోళ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయులు కుటుంబానికి న్యాయం చేయాలి

- మాదారం భూ వివాదంలో అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం
- కలెక్టర్ ఆదేశాలున్నా ఒక వర్గానికే న్యాయం జరిగిందని ఆరోపణ
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజు బీఎస్పీ పార్టీ పార్లమెంట్ సభ్యుడు పృథ్వీరాజ్



**ఉర్కొండ, జూన్ 10, (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలంలోని మాదారం గ్రామానికి చెందిన పిన్నంశెట్టి ఆంజనేయులు కుటుంబంపై వారి బంధువులు దాడి చేయడంతో పాటు, సంబంధిత భూమి హద్దులను తమ పేరుతో స్లాట్‌బుక్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవడం తీవ్ర అన్యాయమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజు ఆరోపించారు. ఈ వ్యవహారంలో బాధిత కుటుంబానికి న్యాయం జరగకుండా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. ఈ విషయమై తహసీల్దార్‌ను ప్రశ్నించగా, తమకు కూడా సమాచారం అందిందని చెప్పారని తెలిపారు. అయితే, బాధిత కుటుంబ సభ్యులు మూడు రోజుల ముందే తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, తాము ఎవరికి చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. ఆంజనేయులు కుటుంబ సభ్యులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని, దీనిపై కలెక్టర్ ఇరు వర్గాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఒక వర్గానికే అనుకూలంగా వ్యవహరించి మరో వర్గానికి అన్యాయం చేస్తారని ఆయన ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి విధానంలో ఎదురైన సమస్యల మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి వ్యవస్థ కూడా పేద రైతులకు ఇబ్బందులు కలిగించేలా మారుతోందని విమర్శించారు. భూముల విషయంలో పేద రైతులకు పూర్తి రక్షణ కల్పించేలా చట్టాలను మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ అంశంపై త్వరలో జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత ఉన్నతాధికారులను కలిసి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా, వాస్తవాలను పరిశీలించి న్యాయం ఉన్నవారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ గూటం విజయ్, బి.ఎం.పి గద్దం విజయ్, జంగయ్య నాగర్ కర్నూల్ ఇంచార్జ్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా మిద్దె మహేష్ నియామకం



**వనపర్తి రూరల్, జూన్ 10, (జనంసాక్షి):** బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) వనపర్తి జిల్లా నూతన అధ్యక్షుడిగా మిద్దె మహేష్‌ను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ నియమించారు. ఈ మేరకు బుధవారం అధికారిక నియామక ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి చేసిన కృషి, పార్టీ పట్ల అంకితభావం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాట స్ఫూర్తితో పనిచేస్తున్న నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం ఈ బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. నియామక పత్రం అందుకున్న అనంతరం మిద్దె మహేష్ మాట్లాడుతూ.... తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్ఠానం ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ వనపర్తి జిల్లాలో బీఎస్పీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. బహుజన సమాజం అభ్యున్నతే బీఎస్పీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆయన, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడంతో పాటు కొత్త సభ్యత్వ నమోదు కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూ, గృహ, ఉపాధి, విద్య, వైద్య సమస్యల పరిష్కారానికి పార్టీ తరపున ఉద్యమాలు నిర్వహిస్తామని, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే బాధ్యతాయుత ప్రతిపక్ష పాత్రను పోషిస్తామని పేర్కొన్నారు. యువత, మహిళలు, రైతులు, కార్మికులు, నిరుద్యోగులను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేసి జిల్లాలో బీఎస్పీకి మరింత బలమైన పునాది వేస్తామని తెలిపారు. వచ్చే రోజుల్లో జిల్లాలోని ప్రతి మండలంలో పార్టీ సమావేశాలు నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని, బహుజనుల హక్కులు, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం పార్టీ నిరంతరం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బడుగం కార్తీక్, ఆంజనేయులు యాదవ్, గోవర్ధన్, హుస్సేన్, వినోద్, వీరబాబు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మిద్దె మహేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## నాగర్‌కర్నూల్ బస్టాండ్‌లో ముగిసిన సత్యసాయి చలివేంద్రం, అంబలి కేంద్రం

**- సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కే.బాలరాజు**



**నాగర్‌కర్నూల్, జూన్ 10 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని భగవన్ శ్రీ సత్యసాయి సేవాసమితి, శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్టు ద్వారా నాగర్ కర్నూల్ ఆర్టీసీ బస్టాండ్‌లో మార్చి 30 నుండి శ్రీ సత్య సాయి చలివేంద్రంలో పంపిణీ చేస్తున్న చల్లని త్రాగునీరు, మజ్జిగతో కూడిన అంబలి కేంద్రం బుధవారం నాడు ముగిసినట్లు సత్యసాయి సేవసమితి కన్వీనర్ కే.బాలరాజు తెలిపారు. సత్యసాయి సేవా సమితి, సాయి భక్తులు, సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్, దాతల సహకారంతో ప్రతిరోజు చల్లని త్రాగు నీరు, గ్లూకోజ్ వాటర్, మజ్జిగతో కూడిన అంబలిని ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. సహకరించిన భక్తులకు దాతలకు స్వామివారి కృప కటాక్షాలు కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ కన్వీనర్ హాకీమ్ విశ్వప్రసాద్, కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, సత్యసాయి యువజన, మహిళా, భజన మండలి, సేవాదళ్, వివిధ జోన్ల బాధ్యులు, బాలవికాస్ గురువులు, సాయి భక్తులు, సత్యనారాయణ, పాండురంగారెడ్డి రంగారావు, శెట్టి, బాలకృష్ణ, రాజు, సువర్ణ, సాయి గీత, శారద, భాస్కర్, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు పరిశీలించిన రాష్ట్రస్థాయి అధికారులు



**మక్తల్, జూన్ 10 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో గోలపల్లి గ్రామ శివారులో 200 కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను రాష్ట్రస్థాయి కోఆర్డినేటర్ చంద్రసేనారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు రాము నిరంజన్ సత్యపాల్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను వీలైనంత వేగవంతంగా చేయాలని, సంవత్సరం కాలంలోపు పనులు పూర్తిచేసి ఇంటిగ్రేటెడ్ స్కూలును అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. వేలాది మంది విద్యార్థులు ఒకేచోట కార్పొరేట్ తరహాలో నాణ్యమైన విద్య ను అభ్యసించేలా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని అన్నారు. వారితోపాటు కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్కూరి రవికుమార్, నిరంజన్ గౌడ్ ఉన్నారు.

## బదిలీపై వెళుతున్న అధికారులకు సన్మానం



**మల్దకల్, జూన్ 10 (జనంసాక్షి):** జోగులంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పని చేస్తున్న సూపర్డెంట్ పెద్ద నరసన్న, సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి, టైపిస్టురెహమాన్ బదిలీపై వెళ్లారు. బుధవారము మండల పరిషత్ కార్యాలయం సమావేశం హాల్లో వీడ్కోలు సమావేశం పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.దీర్ఘకాలికంగా పనిచేస్తూ వెళుతున్న అధికారులు ప్రతి ఒక్కరికి బదిలీలు ఉండడం సహజమేనని పలువురు అన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి మాబి బదిలీపై వెళుతున్న ఆమెకు శాలువా పూలమాలతో సత్కరించారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శులు బదిలీపై వెళుతున్న అధికారులకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. మల్దకల్ కార్యదర్శిగా అర్జున్ బదిలీపై వచ్చిన సందర్భంగా శాలువా పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమలయ్య, కాజమీర్,లక్ష్మణ్ నాయక్, రాఘవేంద్ర గౌడ్,బసిరెడ్డి, భాస్కర్,శివన్న,రేణుక,రిటైర్డ్ సూపర్డెంట్ రాజశేఖర్,కుర్తి రావులచెరువు సర్పంచ్ భగవంతు,కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాల అభివృద్ధికి రూ.1.25 కోట్ల నిధులు

**- బండరాయిపాకుల, కొంకలపల్లి ముంపు గ్రామాల అభివృద్ధి పనులకు త్వరలోనే టెండర్లు**
**- హర్షం వ్యక్తం చేసిన ముంపు గ్రామ ప్రజలు**



**రేవల్లి, జూన్ 10 (జనంసాక్షి):** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఏదుల రిజర్వాయర్ ముంపు గ్రామాలైన బండరాయిపాకుల, కొంకలపల్లి గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. బుధవారం బండరాయి పాకుల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులుఎ సత్య శీలా రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ఎంపీ మల్లు రవి సహకారంతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం రూ. 1.25 కోట్ల నిధులు మంజూరయ్యాయని మండల పార్టీ అధ్యక్షుడు సుల్తాన్ అలీ, వ్యవసాయ శాఖ కమిటీ ఉపాధ్యక్షుడు సత్యశీలా రెడ్డి తెలిపారు. డంపింగ్ యార్డ్ నుండి శనాయిపల్లి కుంటవరకు సైడ్ డ్రైన్ నిర్మాణానికి రూ.20లక్షలు, గౌరిదేవిపల్లి మెయిన్ రోడ్డు నుండి నాగిరెడ్డి ల్యాండ్ వరకు డ్రైన్ రూ. 36లక్షలు, శివాలయం హనుమాన్ దేవాలయాల కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి రూ. 45లక్షలు, అసంపూర్తిగా ఉన్న ప్రైమరీ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఆర్అండ్ఆర్ కమిటీ ద్వారా నిధులు మంజూరయ్యాయి. ఈ పనులన్నింటినీ త్వరలోనే టెండర్ల ప్రక్రియకు పంపుతామని నాయకులు వెల్లడించారు. అలాగే రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల ఎంపికను కూడా అత్యంత పారదర్శకంగా పూర్తి చేస్తామని చెప్పారు. కొత్త పంచాయతీ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యే మేఘారెడ్డికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, సింగిల్ విండో చైర్మన్ లోడే రఘు, జిల్లా పార్టీ కార్యదర్శి వాడల పర్వతాలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమము పిఆర్‌టియు ధ్యేయం

**- సాయికుమార్ కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం**
**- జిల్లా అధ్యక్షులు యాదగిరి జనార్దన్ రెడ్డి**



**నారాయణపేట జూన్ 10(జనంసాక్షి):** ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా పి ఆర్ టి యు పని చేస్తుందని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల మహబూబ్నగర్ జిల్లాలోని గండీడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన యువ ఉపాధ్యాయులు సాయికిరణ్ ఎస్జీటీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పల్లేర్ల మద్దూరు మండలం స్వగ్రామమైన కోస్గి మండలం చంద్రవంచ గ్రామంలోని వారి కుటుంబాన్ని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు వై జనార్దన్ రెడ్డి పి వెంకట్ రెడ్డి పరామర్శించి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ మనోధైర్యాన్ని కల్పించారు.అదేవిధంగా పి ఆర్ టి యు సంక్షేమ నిధి నుండి 1లక్ష రూపాయల చెక్కును సాయికిరణ్ కుటుం బానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పిఆర్టియు సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారము కోసం కృషి చేస్తూనే ఆపత్కాలంలో ఉపాధ్యాయుల కుటుంబాల కు అండగా ఉండాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఆలోచన నుండి వచ్చిన సంక్షేమనీది ద్వారా వారి కుటుంబాలకు లక్ష రూపాయలు అందజేయ డం జరిగిందని అన్నారు ఇప్పటివరకు దురదృష్టవ శాత్తుగా నారాయణపేట జిల్లాలో అకాల మరణం చెందిన ఆరుగురు ఉపాధ్యా యుల కుటుంబాలకు ఈ సంవత్సరము ఉపాధ్యాయ సంక్షేమ నిధి నుండి ఆరు లక్షల రూపాయలను అంద జేయడం జరిగిందని అన్నా రు.ఉపాధ్యాయుల అపరి స్కృతి సమస్యలను ప్రభు త్వము పరిష్కరిస్తాము అని చెప్పడం వల్ల జేఏసీ ఆధ్వర్యంలో జరగవలసిన ఉద్యమ కార్యచరణ కొంత వాయిదా వేయడం జరిగిందని కానీ ప్రభుత్వము త్వరితగతిన నిర్ణయాలు తీసుకోకపోవడం వలన ఉద్యోగ ఉపాధ్యాయు లలో అసహనం పెరుగుతుం దని ఇది తీవ్రమైన ఉద్యమ రూపంలోకి మారకముందే ప్రభుత్వము వెంటనే అన్ని రకాల సమస్యలను పరిష్క రించాలని, ముఖ్యంగా పి ఆర్ సి ,డి ఏ లు పెండింగ్ బిల్లులు హెల్త్ కార్డులపై స్పష్టమైన విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ ఉపాధ్యా యులు మానసికంగా ప్రశాంతంగా ఉన్నప్పుడే ప్రభుత్వం అనుకున్నా లక్ష్యాలు నెరవేరుతాయని వారు సూచించారు ప్రభుత్వము సర్వీస్ రూల్స్ రూపొందించి అన్ని రకాల ప్రమోషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్య క్రమంలో మద్దూర్ మండల విద్యాధికారి జి.జనార్ధన్ రెడ్డి, జడ్.పి.హెచ్.ఎస్ బహార్ పేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు రాజేందర్, జిల్లా మాజీ అధ్యక్షులు పి నర్సింహారెడ్డి మద్దూర్ మండల అధ్యక్షులు భాస్కర్ ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్, నారాయణ పేట మండలం అధ్యక్షులు ఎం.రఘువీర్, దామర్ గిద్ద మండలం అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి కోస్గి మండల అధ్యక్షులు రాజేంద్ర బాబు ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ఉట్కూరు మండల ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి గుండుమాల్ మండలం అధ్యక్షులు ప్రకాష్ గౌడ్ రాష్ట్ర జిల్లాబాధ్యులుబి.మధుసూదన్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్‌కు వీడ్కోలు



**మల్దకల్, జూన్ 10(జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ రాజకుమార్ చౌహన్ గద్వాల సివిల్ సప్లై కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.బుధవారము కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్ చౌహాన్ కు పూలమాల శాలువాతోతాసిల్దార్ ఝాన్సీరాణి,సీనియర్ అసిస్టెంట్ కరీం,గిర్ధవర్ మహేందర్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిపిఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠరథం అందజేసిన ఫ్లేమింగ్ యాజమాన్యం



**శివ్వంపేట, జూన్ 10 (జనంసాక్షి):** తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమం దృష్టిలో ఉంచుకొని పలు గ్రామాల్లో అనేక సామాజిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు ఫ్లెమింగ్ లాబరేటరీ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ జయమురుగన్ ప్రకాష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఉసిరికిపల్లి గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఫ్లెమింగ్ లాబొరేటరీస్ లిమిటెడ్ సంస్థ సామాజిక బాధ్యతగా భావించి, సీఎస్ఆర్ నిధులతో గ్రామానికి వైకుంఠ రథాన్ని బుధవారం సంస్థ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమం ఫ్లెమింగ్ మేనేజింగ్ డైరెక్టర్ జే.ఎం.ప్రకాష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఫ్లెమింగ్ సంస్థ ప్రతినిధులు జీ.రామ్‌కుమార్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జే.మనోహర్ హెడ్ హెచ్ఆర్ జీ. రాజేంద్ర సైట్ హెచ్ఆర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం.సుజాత కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ జీ.సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కృష్ణారావు, పాల్గొన్నారు.

# కవయిత్రి డాక్టర్ మంద సురేఖా రెడ్డికి సన్మానం

**- ప్రపంచ తెలుగు సాహిత్య తెలుగు మహాసభలలో దక్కిన గౌరవం**




**నాగర్ కర్నూల్, జూన్ 10 (జనంసాక్షి):** అంతర్జాతీయ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో 7వ ప్రపంచ తెలుగు సాహిత్య తెలుగు మహాసభలు, ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరం లో ఘనంగా జరిగాయి. చైతన్య సారస్వత పరిషత్ – సౌజన్యం తో వేడుకగా జరిగిన ఈ మహా సభలకు "గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ"– వేదికగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా తమిళనాడు, కర్ణాటక, ఒడి షా, మహారాష్ట్ర, లకు చెందిన ప్రవాసాంధ్ర కవులు, రచయితలు, కళాకారులు, నటులు, గాయకులు, సాహితీ వేత్తలు, అన్ని రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సభలకు నాగర్కర్నూల్ జిల్లా వాసి డాక్టర్ మంద సురేఖా రెడ్డిని ఘనంగా సన్మానం చేశారు. సురేఖా "అసమాన్యుడు– రైతన్న" అనే కవితా శీర్షికలో, రైతు గొప్పదనం, రైతు కష్టాలు, రైతు నిరంతర శ్రమ జీవి, భాధ్యతతో, నిద్రాహారాలు లేక పస్తులుండి కష్టాలు కన్నీళ్లు దిగమింగుకొని లోకానికి పట్టెడన్నం పెడుతున్నం పెడుతున్న గొప్పదనం "కాపుదనం" చేస్తున్న శక్తివంతుడు, అని తన కవిత్వాన్ని వినిపించారు. మరియు మరొక సదస్సులో తెలుగు కథ – ప్రాంతీయ ప్రయోజనం అనే అంశం మీద పత్ర సమర్పణ చేశారు. తెలుగు కథ, కథలో అంతస్సుత్రం. కథా ప్రయోజనం, మానవళి శ్రేయస్సు కు ప్రకృతియే ప్రధానం. జీవ వైవిధ్యాన్ని రక్షించుకోవాలని అంతర్జాతీయ మహా సభ – సెమినార్లో పత్ర సమర్పణ చేసి అందరి చేత ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమం లో కె.వి.వి సత్యనారాయణ రాజు ఫౌండర్ ఆఫ్ ఛాన్స్ లర్, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ, మాజీ – ఎంఎల్.సి, కందుల దుర్గేష్, సాంస్కృతిక శాఖ యువజన మంత్రి జ్యోతుల నెహ్రూ, ఎంఎల్ఏ, శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ కాలారత్న కట్టిమాండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం, దాపార్థ సారధి, కవిసార్వభౌముడ శ్రీనాథ మహాకవి వంశంలో 13 వ వారసులు కావూరి శ్రీనివాస్ శర్మ ప్రముఖ కవి, పరిశోదకులు విశ్రాంత ఆరకియాలజిస్ట్ తదితరులు పాల్గొన్నారు. వారి చేత సన్మానం ప్రశంసా పత్రం మెమెంటో అందజేస్తూ, ప్రశంసించారు. గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ఛాన్సలర్ కె.వి.వి సత్యనారాయణ రాజు, డాక్టర్ మంద సురేఖా రెడ్డి, ప్రతిభ ను, వాగ్దాటిని, కవితాశైలిని, విషయ పరిజ్ఞానాన్ని, దుర్గేష్ సాంస్కృతిక శాఖ, యువజన మంత్రి తెలుపుచూ ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, అభినందించడం వల్ల ఎంతో సంతోషం కలిగిందని డాక్టర్ మంద సురేఖా రెడ్డి తెలియజేశారు. ఆమె ప్రస్తుతం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ముష్టిపల్లి ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు



**బెజ్జంకి,జూన్10,(జనంసాక్షి):** మండలంలోని బెజ్జంకి క్రాసింగ్ వద్ద మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్,మానకొండూర్ నియోజక వర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు భారీ గజమాలతో స్వాగతం పలికి,కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తనపై ప్రజలు చూపుతున్న ప్రేమ, ఆదరణకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్,మాజీ మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ,వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గుడెల్లి శ్రీకాంత్,డైరెక్టర్లు,సర్పంచులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకొని జాతీయ స్థాయికి ఎదగాలి...

**- కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బ్యాంగి ఆనంద్ కుమార్...**

**- వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం క్రీడాకారులకు ధ్రువీకరణ పత్రాల అందజేత...**



**కల్వకుర్తిరూరల్,జూన్ 10,(జనంసాక్షి):** క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకొని క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర జాతీయ స్థాయిలకు ఎదగాలని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బ్యాంగి ఆనంద్ కుమార్ సూచించారు.కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో గత 30 రోజులుగా నిర్వహించిన వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం బుధవారం ముగిసింది.ఈ కార్యక్రమానికి కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బ్యాంగి ఆనంద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై క్రికెట్ అసోసియేషన్ సభ్యులతో కలిసి వేసవి క్రికెట్ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన క్రీడాకారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం మాజీ సర్పంచ్ బ్యాంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని క్రీడాకారులు లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని అన్నారు. క్రీడాకారులు క్రీడల్లో రాణిస్తే గొప్ప గుర్తింపుతో పాటు ఉన్నత భవిష్యత్తు లభిస్తుందని పేర్కొన్నారు. కల్వకుర్తి మినీ స్టేడియాన్ని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అన్ని రకాల మౌళిక వసతులతో పాటు మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.వేసవి కాలంలో క్రీడాకారుల కోసం కల్వకుర్తి మినీ స్టేడియంలో క్రికెట్ అసోసియేషన్ సభ్యులు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు.రానున్న రోజుల్లో కల్వకుర్తి ప్రాంతం నుంచి గ్రామీణ క్రికెట్ క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలని ప్రతిభ కలిగిన క్రీడాకారులకు తమ వంతు సహకరిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ నాయకుడు దున్న సురేష్,క్రికెట్ అసోసియేషన్ సభ్యులు సుధాకర్,హసన్,జహీర్,చెన్నకేశవులు,మహేష్ రెడ్డి,షఫీ,సీనియర్ క్రీడాకారులు రాజు,అతిఫ్ బారి,యశ్వంత్,లతో క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రామోజీపల్లిలో మద్యపాన నిషేధంపై గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం...



**పెద్ద శంకరంపేట, జూన్ 10 (జనంసాక్షి):** పెద్ద శంకరం పేట మండల పరిధిలోని రామోజీపల్లిలో బుధవారం నిర్వహించిన గ్రామ సర్పంచ్ దంతల జెసిల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో గ్రామంలో ఎవరు కూడా మద్యం విక్రయించ కూడదని మద్యపానాన్ని నిషేధిస్తూ గ్రామస్తులందరితో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఎవరైనా గ్రామంలో అక్రమంగా మధ్యాహ్నం విక్రయిస్తే 50వేల జరిమానా విధించనున్నట్లు గ్రామస్తులందరి సహకారంతో తీర్మానం చేశారు. గ్రామంలో శాంతిభద్రతలు కుటుంబ సంక్షేమం యువత భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ వివరించారు. గ్రామంలో ఎవరైనా అక్రమంగా మధ్యాన్ని విక్రయిస్తే ఆధారాలు సహా పట్టించిన వారికి బహుమానంగా 5000 రూపాయలు ఇవ్వనున్నట్లు వివరించారు. గ్రామంలో మధ్య నిషేధానికి గ్రామ పెద్దలు మహిళా సంఘాల బాధ్యులు యువకులు తీర్మానాన్ని హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ రెడ్డి..ఎంపీడీవో క్రాంతి కుమార్, పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ ఉపసర్పంచ్ సంగమేశ్వర్ మాజీ ఎంపీపీ బాసాడ రాజు అనంతరం తదితరులు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు

**- రక్తదాన శిబిరం, కేక్ కటింగ్‌తో కార్యకర్తల సందడి..**



**మెదక్ జూన్ 10(జనంసాక్షి):** మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా సీనియర్ నాయకులు కంఠరెడ్డి. తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలను జరిపారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ శిబిరంలో యువత, పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం విశేషంగా నిలిచింది.అనంతరం కార్యకర్తలు, అభిమానులు కలిసి కేక్ కట్ చేసి కంఠరెడ్డి తిరుపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ప్రజాసేవే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్న ఆయన యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలిచే నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండి సేవలు అందిస్తూ, పేద ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు.యువతను ప్రోత్సహిస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కంఠరెడ్డి తిరుపతి రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతోందని, ఆయన మార్గదర్శకత్వంలో పనిచేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన రక్తదాన శిబిరం, సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరూ బైక్,కారు ర్యాలీతో పెద్ద ఎత్తున ఏడుపాయలకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ పరిపాలన స్వర్ణ యుగం

**- హవేలీ ఘన్పూర్ బిజెపి మండల అధ్యక్షుడు వదలపర్తి శ్రీనివాస్**



**మెదక్, జూన్ 10 (జనంసాక్షి):** ప్రధాని మోదీ 4,399 రోజుల పాలన ఒక స్వర్ణయుగం: బిజెపి మండల అధ్యక్షులు వదలపర్తి శ్రీనివాస్

**హవేలీ ఘనపూర్:** భారతదేశంలో అత్యధిక కాలం సేవలందించిన ఎన్నికైన ప్రధానమంత్రిగా గౌరవనీయ శ్రీ నరేంద్ర మోడి చారిత్రాత్మక మైలురాయిని అధిరోహించడం 140 కోట్ల భారతీయుల నమ్మకాని కి నిదర్శనమని బిజెపి హవేలీ ఘనపూర్ మండల అధ్యక్షులు వదలపర్తి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మోడి 4,399 రోజుల పాలన భారత నాగరికత చరిత్రలోనే ఒక సువర్ణ అధ్యాయమన్నారు. గత 12 ఏళ్లలో పేదల సంక్షేమం, మహిళా సాధ ఐ సి ఏ ఆర్ త, ఆర్టికల్ 370 రద్దు, బలమైన సరిహద్దు భద్రత, యూపీఐ డిజిటల్ విప్లవం మరియు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనతో దేశ రూపురేఖలు మారిపోయాయని ఆయన కొనియాడారు. నేడు భారత్ ప్రపంచ వేదికపై అత్యంత గౌరవప్రదమైన స్థానంలో నిలిచిందన్నారు. వికసిత్ భారత్ 2047లక్ష్యంతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ప్రధాని మోదీ కి హవేలీ ఘనపూర్ మండల బిజెపి తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ పై కేసు నమోదు




**చేర్యాల, జూన్ 09 (జనంసాక్షి) :** ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మంగళవారం ఉదయం ఆకునూరు రోడ్డులో పాలిటెక్నిక్ కళాశాల వెనకాల అక్రమంగా టిప్పర్ల సహాయంతో మట్టి తరలిస్తున్నారన్న నమ్మదగిన సమా చారం మేరకు స్థానిక ఎస్ఐ అపూర్వ రెడ్డి అక్కడికి వెళ్లి చూడగా అక్కడ టిప్పర్ సహా యంతో అక్రమంగా మట్టి తరలించ డానికి పెద్దమ్మగడ్డకు చెందిన వెంక టేశ్ (వాహన యజమాని)ని నిలదీయ డంతో ఎటువంటి అనుమతిలేదని చెప్పడంతో వాహనాన్ని పోలీసుస్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

## అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుకు రూ. 50 వేల విరాళం



**శివ్వంపేట జూన్ 10 (జనంసాక్షి) :** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్నా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా ఏర్పాటు, ఆవిష్కరణ కార్యక్రమాలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారి గంగాధర్ తనవంతు ఆర్థిక సహాయంగా బుధ వారం రూ. 50 వేల రూపాయల విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్ మాట్లాడుతూ గ్రామాలలో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని మన పిల్లుట్ల గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏర్పాటు చేస్తుందడం తనకెంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. అంబేద్కర్ కొందరివాడు కాదనీ ఆయన అందరివాడు అని విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. అలాగే మన మన గ్రామంలో మహనీయుల విగ్రహాలకు గాని గ్రామాన్ని అన్నీ రంగాల్లో అభ్యున్నతిగా తీర్చిదిద్దడానికి తన వంతు సహాయం ఎప్పుడూ ఉంటానని గంగాధర్ పునరుద్ఘాటించారు. అడిగిన వెంటనే కాదనకుండా విరాళాన్ని అందజేసిన దాత బండారి గంగాధర్ గారికి అంబేద్కర్ యువజన సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్యం కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించిన సర్పంచ్

**- గ్రామ సర్పంచ్ యాబన్నగారి రవితేజ రెడ్డి**




**కొల్చారం, జూన్ 10,(జనంసాక్షి):** కొల్చారం మండలంలోని పైతర గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ యాబన్నగారి రవితేజ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా విభజించి వేయడం వలన అనేక లాభాలు ఉన్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణ, మొక్కల కార్యక్రమాలపై గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామంలో మూడు నెలలు గడుస్తున్నా ధాన్యం తూకం వేయక నాన్న ఇబ్బందులు పడుతున్నామని, రైతులు తెలిపారు. గ్రామానికి చెందిన ఇమాన్యుయల్ అనే రైతు అకాల వర్షాలు పడి మొలక వచ్చినప్పటికీ గాను ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని తెలిపారు. బార్దాన్ వచ్చిన సమయంలో లారీలు రావడం లేదని, ధాన్యం తూకం వేసే సంచులు వచ్చిన తర్వాత లారీలు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవితేజ రెడ్డి, గ్రామ కార్యదర్శి ప్రశాంత్, వార్డు మెంబర్లు, పోలీసు అధికారులు, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బివిఆర్ఐటిలో ప్రారంభమైన అంతర్జాతీయ వామ్స్ సదస్సు

### 6G సాంకేతికతలు భవిష్యత్తు యాంటేన్నా వ్యవస్థలు, వైర్లెస్ ,కమ్యూనికేషన్ పై ప్రపంచ నిపుణుల చర్చలు




**నర్సాపూర్, జూన్ 10 (జనంసాక్షి):** నర్సాపూర్ పట్టణ సమీపంలోని బి.వి.ఆర్. ఐ.టి కళాశాలలో బుధవారం అంతర్జాతీయ 5వ ఐఈఈఈ వైర్లెస్ యాంటేనాస్ అండ్ మైక్రోవ్ వామ్స్ 2026 సదస్సును ఘనంగా ప్రారంభించారు. ఈసీఈ విభాగంలో ఆధ్వర్యంలో జూన్ 10 నుంచి 13 వరకు ఈ అంతర్జాతీయ సదస్సు నిర్వహించడం జరుగుతుంది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా అమెరికాకు చెందిన లింట్రీస్ సంస్థ చీఫ్ ఇంజనీర్ ఫిల్ వెనీజియా విష్ణు ఎడ్యుకేషన్ సొసైటీ ఉపాధ్యక్షులు రవిచంద్రన్ రాజగోపాల్ ,కార్యదర్శి ఆదిత్య విస్సం, ప్రారంభించారు ఈ సందర్భంగా బి.వి.ఆర్.ఐ.టి కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ ధూబే మాట్లాడుతూ యాంటేన్నా సాంకేతికతలు వైర్లెస్ కమ్యూని కేషన్ వ్యవస్థలు మైక్రో వేవ్ ఇంజనీరింగ్ రంగాల్లో జరుగుతున్న అత్యాధునిక పరిశోధనలను విద్యార్థులు అధ్యాపకులు తెలుసుకునేందుకు చక్కటి వేదిక నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సి ఈ విభాగాధిపతి వామ్స్ 2026 సదస్సు జనరల్ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ సంజీవరెడ్డి చేశారు అమెరికా న్యూజిలాండ్ ఆస్ట్రేలియా కెనడా నెదర్లాండ్ తైవాన్ చైనా మలేషియా సింగపూర్ పోలాండ్ కజిగిస్తాన్ తెబనాన్ ఫ్రాన్స్ తదితర దేశాలతో కలిపి మొత్తం 18 దేశాల నుంచి ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటున్నారని తెలిపారు. అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు బోస్టన్ ప్రాంత విద్య సంస్థలు ఆస్ట్రేలియాలోని ఆర్ఎంఐటి యూనివర్సిటీ సింగపూర్ లోని ఎన్ టి యు వంటి ప్రతిషాత్మక సంస్థల ప్రతినిధులు కూడా హాజరయ్యారని పేర్కొన్నారు. అలాగే ఈ సదస్సుకు మొత్తం 1,059 సాంకేతిక పరిశోధన పత్రాలు అందగా కఠినమైన సమీక్ష ప్రక్రియ అనంతరం 753 పత్రాలు మౌఖిక పోస్టర్ ప్రజెంటేషన్లకు ఎంపికైనట్లు తెలిపారు. భారతదేశం లోని 29 రాష్ట్రాల నుంచి పరిశోధకులు ఐఐటీలు ఎన్ఐఎస్సీ బెంగళూరు ఎన్ ఐ టి లు ఐఐఐటీలు బిట్స్ ప్రముఖ విశ్వవిద్యాలయాలు పరిశ్రమలు జాతీయ పరిశోధనా సంస్థలకు చెందిన శాస్త్రవేత్తలు తమ పరిశోధన ప్రదర్శించినట్లు వెల్లడించారు. ప్రారంభోత్సవానికి ప్రముఖ విద్యావేత్తలు శాస్త్రవేత్తలు పరిశ్రమల నిపుణులు పాల్గొన్నారు. వారిలో ఫిల్ వినీజియా చీఫ్ ఇంజనీరింగ్ లిటరేస్ అమెరికా ధావల్ పూజారా అధ్యక్షులు డబ్ల్యూ ఏ ఎం ఎస్ సొసైటీ వైస్ ఛాన్సలర్ ప్రధాని యూనివర్సిటీ గుజరాత్ అనంతభారతి ఉపాధ్యక్షులు వామ్ సొసైటీ సుధాకర్ రావు సలహాదారు వామ్స్ 2026 సిజే రెడ్డి అధ్యక్షులు ప్లాంటినాస్ అండ్ ప్రొఫెషన్ క్రిస్టఫ్ పు యు ఫ్యూమాక్స్ మాజీ అధ్యక్షులు ఆస్ట్రేలియా ఫ్రాన్సిస్కో ఆంర ఆంధ్రియల్లీ ఇటలీ సమీర్ చక్రవర్తి విగ్నేష్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విశాఖపట్నం పిఎన్ఆర్ చౌదరి రఘు ఇంజనీరింగ్ కళాశాల విశాఖపట్నం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్లు విభాగాధిపతులు అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థులు అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ బాపిరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడుతేనే భవిష్యత్తు : ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి..




**నారాయణఖేడ్, జూన్ 10 (జనంసాక్షి):** నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఇంపాక్ట్ 'ప్రతిభకు పట్టాభిషేకం' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. బుధవారం నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రతిభకు పట్టాభిషేకం" ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభావాలు అందజేత కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ..** విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వంటి సంస్థలు నిర్వహించే వ్యక్తిత్వ వికాస,నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. యువతను సరైన మార్గంలో నడిపించడంలో ఇంపాక్ట్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

తాను ఎమ్మెల్యే కాకముందు యువత ఉపాధి కోసం పడ్డ తపనను ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేసుకున్నారు. గతంలో హెచ్.ఆర్ ప్యాలెస్ ( హెచ్ ఆర్ ప్లస్ ) వేదికగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో భారీ జాబ్ మేళా నిర్వహించామని తెలిపారు. ఆ జాబ్ మేళాలో సుమారు 1500 మంది నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ కంపెనీలలో ఉద్యోగాలు లభించాయని వివరించారు. అందులో కేవలం 300 మంది అనివార్య కారణాల వల్ల విధుల్లో చేరకపోయినప్పటికీ, మిగిలిన 1200 మందికి పైగా యువత నేటికీ ఆయా ఉద్యోగాల్లో స్థిరపడి, తమ కుటుంబాలకు ఆసరాగా నిలవడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తోందని ఎమ్మెల్యే గారు హర్షం వ్యక్తం చేశారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు మరిన్ని మంచి అవకాశాలు కల్పించేందుకు త్వరలోనే నియోజకవర్గ స్థాయిలో మరోసారి భారీ జాబ్ మేళాను నిర్వహిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ వేదికగా ప్రకటించారు. స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, యువత ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి, ఎస్సై శ్రీశైలం, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహెర్ అలీ , బంజారా సేవాలాల్ రాష్ట్ర సంఘం అధ్యక్షులు కర్ర రమేష్ చౌహన్, మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి ,ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం,స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించాలన్న.. తిరగరాయాలన్న మోదితోనే సాధ్యం

**- 4399 రోజుల పాలనతో సరికొత్త చరిత్ర**

**- మాజీ ఎంపీ బీబీ పాటిల్, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి**



**న్యాల్‌కల్, జూన్ 10, (జనంసాక్షి) :** చరిత్ర సృష్టించాలన్న.. చరిత్రను తిరిగి రాయాలన్న అది ప్రధాని మోదితోనే సాధ్యమని, 4399 రోజుల అఖండ పాలనతో సరికొత్త చరిత్రను సృష్టించాడని జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్, సంగారెడ్డి జిల్లా భాజపా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డిలు అన్నారు. బుధవారం మాజీ ఎంపీ, జిల్లా అధ్యక్షురాలు, స్థానిక పార్టీ నేతలు, శ్రేణులతో కలిసి మండలంలోని ప్రఖ్యాత రేజింతల్ స్వయంభూ శ్రీ సిద్ధి వినాయకున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఏకధాటిగా 12 సంవత్సరాల పాటు ప్రధాన మంత్రిగా బాధ్యతలు కొనసాగడం పట్ల శ్రీ సిద్ధి వినాయకున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్ట, ఆయురారోగ్యాలతో సుదీర్ఘకాలంగా కొనసాగాలని కోరుతూ.. ఆలయ ప్రధాన వేద పండితులు, నేతలు అభిషేకాలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంగువార్ మల్లేష్, పార్టీ నేతలు నౌబాద్ జగన్, గొల్ల భాస్కర్, వైద్యనాథ్, పూల సంతోష్, రమేష్ రెడ్డి, విశ్వనాథ్, శ్రీనివాస్ గౌడ్, సుదీర్ బండారి, సంతోష్, శ్రవణ్, శివాజీ పాటిల్, సుభాష్ రెడ్డి, అరుణ్, నరేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

- హెల్మెట్ ధరించకపోవడంతో రోడ్డు
- ప్రమాదాల్లో ఎక్కువ మరణాలు
- డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే చర్యలు తప్పవు
- మీ కుటుంబాలను అదృష్ట పెట్టుకొని వాహనాలు నడపాలి
- మైనర్‌లు వాహనాలు నడిపితే చర్యలు
- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత
- గ్రామ ప్రజలతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించి, హెల్మెట్లను పంపిణీ
- రోడ్డు భద్రతపై "ఆరైవ్ అలైవ్ అవగాహన..,
- (డీజీపీ లా అండ్ ఆర్డర్) మహేష్ మురళీధర్ భగవత్,

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి టౌన్ జూన్ 10 (జనంసాక్షి):** డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, తెలంగాణ రాష్ట్ర లా అండ్ ఆర్డర్ డిజిపి మహేష్ మురళీధర్ భగవత్ అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి మండలం ఫసల్వాడి గ్రామంలో సర్పంచ్ హరిప్రసాద్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన గ్రామసభకు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) మహేష్ మురళీధర్ భగవత్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, , జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు

**హెల్మెట్, సీటు బెల్ట్ ధరిస్తేనే గ్రామంలోకి అనుమతి తీర్మానం...**

ఫసల్వాడి గ్రామ సర్పంచ్ హరిప్రసాద్ మాట్లాడుతూ, ఈ సభ వేదికగా ఈ రోజు నుంచి హెల్మెట్, సీటు బెల్ట్ ధరించనిదే గ్రామంలోని ఎవరికీ అనుమతి లేదని తీర్మానం చేసుకుంటున్నట్లు తెలిపారు. నో హెల్మెట్ నో ఎంట్రీ విధానాన్ని అమలుచేస్తున్నామని అన్నారు. దేశంలో తెలంగాణ పోలీసుశాఖ పనితీరు ఆదర్శప్రాయంగా ఉందని, ట్రాఫిక్ నిబంధనలపై తమ ఫసల్వాది గ్రామంలో అవగాహన కల్పించేందుకు "ఆరైవ్ అలైవ్ " కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ...**

సంగారెడ్డి జిల్లా ప్రజలను రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తం చేసి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు డీజీపీ మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్ గారు ఫసల్వాడి గ్రామానికి రావడం "ఆరైవ్ అలైవ్ " కార్యక్రమ ప్రాధాన్యతను తెలియజేస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో వాహనదారులు, పాదచారులు అనేకులు ప్రాణాలు కోల్పోతున్నారని, అందుకు ముఖ్య కారణం ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడమేనని అన్నారు. ప్రతి వాహనదారుడు విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించి, హెల్మెట్, సీటు బెల్ట్ ధరించి, పరిమిత వేగంతో ప్రయాణించాలని సూచించారు.

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ...**

ఆరైవ్ అలైవ్ అంటే మన ప్రయాణం సురక్షితంగా సాగి, గమ్యస్థానానికి క్షేమంగా చేరుకోవడం అని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. జుట్టు చెడిపోతుందనో, సీటు బెల్ట్ వేసుకుంటే అసౌకర్యంగా ఉంటుందనో భావించి అజాగ్రత్తగా వ్యవహరించవద్దని అన్నారు. కుటుంబ యజమానిని కోల్పోతే ఆ కుటుంబానికి కలిగే నష్టం తీర్చలేనిదని పేర్కొన్నారు.

**తెలంగాణ రాష్ట్ర డీజీపీ మహేష్ మురళీధర్ భగవత్, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...**






ఈ సందర్భంగా ఫసల్వాడి గ్రామ సభ, "ఆరైవ్ అలైవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథి, తెలంగాణ రాష్ట్ర డీజీపీ మహేష్ మురళీధర్ భగవత్, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చిన్న మొబైల్ ఫోన్ కొనుగోలు చేస్తేనే, స్క్రీన్ గార్డ్ వేయిస్తామని, మొబైల్ కంటే మన ప్రాణాలు, మన ప్రయాణం ఎంతో విలువైనవని గుర్తించాలని సూచించారు. కావున మన ప్రాణరక్షణలో భాగమైన హెల్మెట్‌ను తప్పనిసరిగా కొనుగోలు చేసి వినియోగించాలని సూచించారు.

కార్లలో ప్రయాణించేటప్పుడు డ్రైవర్ మాత్రమే కాకుండా ప్రయాణికులందరూ సీటు బెల్ట్ ధరించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపరాదని, మద్యం సేవించినట్లయితే ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాలను వినియోగించాలని తెలిపారు. పండుగలకు అల్లుళ్లకు కొత్త బట్టలు బహుమతిగా ఇచ్చే సంప్రదాయం తెలంగాణ ప్రజలదని, తన తరఫున ఒక సూచనగా వారి ప్రాణరక్షణకు ఉపయోగపడే హెల్మెట్‌ను బహుమతిగా ఇస్తే మరింత మంచిదని అన్నారు.

రహదారులపై వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం , మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. గమ్యస్థానానికి చేరుకోవడం ముఖ్యమే, కానీ సురక్షితంగా చేరుకోవడం మరింత ముఖ్యమైనది" అనే భావనతో "ఆరైవ్ అలైవ్ "సందేశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తున్నామని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో



ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. యువత ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన పెంచుకుని ఇతరులకు కూడా చైతన్యం కల్పించాలని కోరారు. అనంతరం గ్రామ ప్రజలతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించి, హెల్మెట్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమాహారతి, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎంహెచ్‌వో లలిత, ఆర్డీవో రాజేందర్, రవాణా శాఖ జాయింట్ కమిషనర్ వెంకటరమణ, డీఎస్పీ సత్యయ్య గౌడ్, ఎమ్మార్వో దశరథ్, జిల్లా పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధి నా లక్ష్యం...!

**- మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్**



**కల్వకుర్తిరూరల్,జూన్10,(జనంసాక్షి):** కల్వకుర్తి మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్పర్సన్ బృంగి రత్నమాల అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు కల్వకుర్తి మున్సిపాలిటీలోని పలు వార్డులలో మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్19.20.21.22 వార్డులలో పర్యటించివారి సమస్యలను తెలుసుకున్నారు వార్డులలోని ప్రజలు పలు సమస్యల మీద దరఖాస్తు పేపర్లు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్ కౌన్సిలర్లు చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి మబ్బు రామరాజు కొల్లోజు రాజేష్ చిత్తారి ఎల్లమ్మ శీను కోడెల లలిత గణేష్ యాదవ్ ఎజాస్ మక్బుల్ మాజీ కౌన్సిలర్ నేరటి చిన్న నాయకులు సోఫి వెంకట్ రెడ్డి ఈశ్వర్ రేష్మ శివ రెహనా దున్న సురేష్ మున్సిపల్ అధికారులు వార్డుల ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# చందూరి ప్రేమయ్య అకాల మరణం...!

**- దేవులపల్లి గ్రామంలో తీవ్ర విషాదం**

**- 70 ఏళ్లుగా స్థానిక సీఎస్ఐకి అందించిన ఉచిత సేవలు మరువలేనివి**



**కౌడిపల్లి జూన్ 10,(జనంసాక్షి):** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం దేవులపల్లి గ్రామంలో చందూరి ప్రేమయ్య అకాల మరణంతో దేవులపల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గత 70 సంవత్సరాలుగా స్థానిక సీఎస్ఐ (CSI) చర్చిలో ఎలాంటి లాభాపేక్షలు లేకుండా ఉచిత సేవకుడిగా నిరంతర సేవలు అందించిన చందూరి ప్రేమయ్య, అకాల మరణం చెందారు. ఆయన మరణవార్త వినగానే దేవులపల్లి గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. చర్చి అభివృద్ధికే కాకుండా, గ్రామానికి ఆయన చేసిన నిరుపమానమైన సేవలను గుర్తుచేసుకుంటూ గ్రామస్తులు, చర్చి కమిటీ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు నీ సేవలు మరువలేము ప్రేమయ్య, అంటూ స్థానికులు ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ, ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి.. సురక్షితంగా ఇంటికి చేరుకోండి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**- జిల్లా ఎస్పీ సునీత రెడ్డి**

**వనపర్తి బ్యూరో జూన్10 (జనంసాక్షి):** ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నిబంధనలు తప్పక పాటించాలని, తన ప్రాణంతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వనపర్తి మున్సిపల్ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా బుధవారం స్థానిక కల్యాణసాయి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆటో డ్రైవర్లు, బస్ డ్రైవర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఇప్పటి వరకు దేశంలో జరిగిన కొన్ని ఘోర రోడ్డు ప్రమాదాలను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. అదేవిధంగా పోలీస్, సాంస్కృతిక శాఖ కళాకారులు రోడ్డు ప్రమాదాలు, మత్తు పదార్థాల సేవనం ద్వారా జరిగే అనర్థాలను కళా ప్రదర్శన ద్వారా చూపించారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...**



వాహనం నడిపే ప్రతి డ్రైవరు నేను చాలా బాగా నడిపిస్తాను అనే ధీమాతోనే ఉంటారని కానీ నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయినప్పుడు వారి కుటుంబ సభ్యులకు నిర్లక్ష్యానికి మూల్యం ఎంతటిదో తెలుస్తుందన్నారు. దేశంలో ప్రతి 4 నిమిషాలకు రోడ్డు ప్రమాదం ద్వారా ఒకరి ప్రాణం పోతుందని తెలియజేశారు. అందుకే వనపర్తి జిల్లాలో ప్రమాదాల నివారణ కొరకు వాహనదారులకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ పెట్టుకోవడం, నాలుగు చక్రాల వాహనం నడిపేవారు సీటు బెల్టు వేసుకోవడం, స్పీడ్ లిమిట్ పాటించడం, మద్యం సేవించి వాహనాలు నడిపించకపోవడం, ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపించకపోవడం వంటి కనీస నిబంధనలు పాటించాలని సూచించారు.

**జిల్లా ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ...**



పోలీసులు రోడ్డుపై తనిఖీలు నిర్వహించినప్పుడు పోలీసులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని అపోహ పడతారని, కానీ రోడ్డు భద్రత అనేది వాహనదారుల ప్రాణాలు కాపాడటానికే తప్ప ఇబ్బందులకు గురి చేయడానికి కాదనీ స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు విపరీతంగా జరిగి ప్రతి రోజు దేశంలో కనీసం 15 మంది తమ ప్రాణాలు కోల్పోతున్నారని అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి జనవరి, 2026 నుండి పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ట్రాన్స్పోర్ట్ తదితర శాఖల సమన్వయంతో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని, ఇంట్లో నుంచి బయటికి వచ్చేటప్పుడు తమ ప్రాణం తో పాటు ఇతరుల ప్రాణాలు కాపాడేవిధంగా వాహనం నడిపించాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్తగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ నడిపించాలని సూచించారు. అతివేగం, మత్తు పదార్థాలు సేవించి వాహనం నడపటం, మొబైల్ మాట్లాడుతూ, ఇద్దరు కంటే ఎక్కువ మందిని కూర్చోబెట్టుకొని వాహనం నడపటం, వంటి పనులు చేయవద్దని, హెల్మెంట్, సీట్ బెల్ట్ ధరించి రోడ్డు నిబంధనలు పాటిస్తూ, పాదచారులను, ఇతర వాహనాలను దృష్టిలో పెట్టుకొని వాహనం నడపాలని సూచించారు. అనంతరం రోడ్డు భద్రత పై కళా ప్రదర్శన నిర్వహించిన తెలంగాణ సాంస్కృతిక సారథి సభ్యులు, పోలీస్ కళాకారులకు హెల్మెంట్ ప్రధానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా మున్సిపల్ కమిషనర్ మునావర్ అలీ, డి.ఎస్.పి గిరిధర్, బసంతి ఫౌండేషన్ నిర్వాహకులు అజయ్ నాయుడు, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్లు పరశురాం, సి.ఐ లు, ఆటో డ్రైవర్లు బస్‌డ్రైవర్లు మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యారు.



## బిజెపి ఎంపీ అరుణమ్మకు కాంగ్రెస్ పార్టీ నాయకుల వినతి

**జిల్లేడు చౌదరిగూడ (జనంసాక్షి) :** పాలమూరు బీజేపీ ఎంపీ అరుణమ్మ రంగారెడ్డి ఎత్తిపోతలో భాగంగా ఉన్న లక్ష్మి దేవిపల్లి రిజర్వేర్ సందర్శించారు ఇందులో భాగంగా జిల్లేడు చౌదరిగూడ రావడం జరిగింది ఆమెకు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందించారు తెలంగాణ రైతులు యాప్ వలన ఎరువు బస్తాలు పొందలేక పోతున్నారని ఎంపీ కి వివరించారు. ఈ కార్యక్రమంలో చలివేంద్ర పల్లి రాజు.మహిళా అధ్యక్షురాలు పిట్ట రజిత. సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పడిగళ్ల అశోక్



**వికారాబాద్, జూన్ 10 (జనంసాక్షి):** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బుధవారం వికారాబాద్‌లోని తన సోదరి డాక్టర్ సబిత ఆనంద్ నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ మండల మాజీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగళ్ల అశోక్, నియోజకవర్గానికి చెందిన పలువురు పార్టీ నాయకులతో కలిసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు మరియు పార్టీ కార్యక్రమాలపై వారు చర్చించి పార్టీ నాయకుడి జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేసి పార్టీ నాయకులతో కార్యకర్తలతో గడిపారు.

## గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

### ప్రిన్సిపాల్ డాక్టర్ ఇశ్రత్




**శామీర్ పేట్, జూన్ 10(జనం సాక్షి ) :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల షామీర్ పేట్ లో 2026- 27 సంవత్సరానికి అడ్మిషన్లు ఈనెల 20 వరకు కలవని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇస్రత్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కళాశాలలో బి కాం, (సి ఏ, బి ఏ ), బి ఎస్సి, కోర్సులలో సీట్లు కలవని తెలియజేశారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుని షెడ్యూల్డ్ క్యాస్ట్ ( ఎస్సి )మహిళ అభ్యర్థులకు అడ్మిషన్లు కలవని, ఆసక్తి కలవారు ఈనెల 20 లోపు పదవ తరగతి ఇంటర్మీడియట్ మార్కుల మెమోలు, కులం, ఆదాయం సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, ఇంటర్మీడియట్ టిసి, బోనాఫైడ్ మరియు 8 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో శామీర్‌పేట్ విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు .విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# ప్రజల సహకారంతో తులే కలాన్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతాం

### సమగ్ర గ్రామాభివృద్ధే ధ్యేయం.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు : తులేకలాన్ సర్పంచ్ సామ అశ్విని రవీందర్ రెడ్డి




**ఇబ్రహీంపట్నం, జూన్ 10(జనంసాక్షి)** ప్రభుత్వ అధికారుల సమన్వయంతో, ప్రజల పూర్తి సహకారంతో తులే కలాన్ గ్రామాన్ని అన్ని రంగాలలో ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడమే తమ ప్రధాన ధ్యేయమని గ్రామ సర్పంచ్ సామ అశ్విని రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. తులే కలాన్ గ్రామంలో బుధవారం నాడు సర్పంచ్ అధ్యక్షత న ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సభకు గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ సామ అశ్విని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధి కోసం పాలకవర్గం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి, అధికారుల తోడ్పాటుతో గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆమె ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.మఈ గ్రామ సభకు ప్రత్యేక అధికారిగా హాజరైన ఎంపీడీవో ప్రమీల నాయక్ మాట్లాడుతూ, ప్రస్తుతం వర్షాకాలం సీజన్ ప్రారంభం అవుతున్నందున ప్రజలంతా ఆరోగ్య విషయాల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురుగు కాలువలను శుభ్రం చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి పనులను పకడ్బందీగా చేపడతామన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాబోయే వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా మార్చడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు.యువతకు మార్గదర్శకం -- సంక్షేమ పథకాల పంపిణీ:సమాజంలో పిల్లలు, యువత తప్పుదోవ పట్టకుండా మంచి మార్గం వైపు వెళ్లే విధంగా ఇంట్లో తల్లిదండ్రులు, గ్రామంలోని పెద్దలు బాధ్యత తీసుకోవాలని డాక్టర్ ప్రమీల నాయక్ గారు కోరారు. యువశక్తిని గ్రామాభివృద్ధికి ఉపయోగపడేలా ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తులే కలాన్ గ్రామంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, అలాగే నిరుపేదలకు ఆసరాగా నిలిచే చేయూత పింఛన్లను పారదర్శకంగా అందజేస్తామని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధి పనుల్లో రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా స్వచ్ఛందంగా సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# పంచాయతీ కార్యదర్శికి ఘనంగా వీడ్కోలు

### భావోద్వేగంగా వీడ్కోలు పలికిన గ్రామస్తులు • ఆరేళ్ల సేవలను గుర్తుచేసుకుని ప్రశంసల జల్లు




**మహమ్మదాబాద్,జూన్10 (జనంసాక్షి) :** మండలంలోని గాధిర్యాల్ గ్రామంలో ఆరు సంవత్సరాలపాటు సేవలందించి ఇటీవల బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి హాజీకి గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఘనంగా వీడ్కోలు పలికారు.బుధవారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో సాగింది. గ్రామ పెద్దలు,వార్డు సభ్యులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యదర్శి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పి. వెంకట్రాంరెడ్డి,ఉప సర్పంచ్ ఈ.హన్మంత్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ బి.రామకృష్ణ,ఉపాధ్యాయుడు ఎస్.వెంకటయ్య,అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు జి.చంద్రయ్య తదితరులు మాట్లాడుతూ..హాజీ గ్రామంలో విధులు నిర్వహించిన కాలంలో ప్రజల సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు.ఒక అధికారిగా కాకుండా గ్రామప్రజలను తన సొంత కుటుంబ సభ్యుల్లా భావించి సేవలందించారని కొనియాడారు.గ్రామాభివృద్ధి,పారిశుద్ధ్యం,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయమని అన్నారు.గ్రామ ప్రజలతో ఎల్లప్పుడూ సత్సంబంధాలు కొనసాగిస్తూ అందరికీ అందుబాటులో ఉండేవారని గుర్తు చేసుకున్నారు.ఎక్కడ విధులు నిర్వహించినా,అదే సేవాభావంతో ప్రజలకు అండగా నిలుస్తారని విశ్వాసం వ్యక్తంచేశారు.గ్రామస్తుల సహకారమే నా బలం'వీడ్కోలు సందర్భంగా పంచాయతీ కార్యదర్శి హాజీ మాట్లాడుతూ..గ్రామ ప్రజలు,పారిశుద్ధ్య కార్మికులు,ప్రజాప్రతినిధుల సహకారంతోనే గ్రామానికి సేవలందించగలిగానని అన్నారు.గాధిర్యాల్ గ్రామ ప్రజలు తనపై చూపిన ప్రేమ,ఆదరణను ఎప్పటికీ మరిచిపోలేనని పేర్కొన్నారు.మండలంలోని 22 గ్రామాల మధ్య గాధిర్యాల్ పంచాయతీకి ప్రత్యేక గుర్తింపు రావడంలో గ్రామ ప్రజల సహకారం కీలక పాత్ర పోషించిందని తెలిపారు.తాను బదిలీ అయినప్పటికీ గ్రామంతో ఉన్న అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని భావోద్వేగంగా చెప్పారు. అనంతరం గ్రామస్తులు శాలువాలు కప్పి,పుష్పగుచ్ఛాలు అందజేసి కార్యదర్శి హాజీని సన్మానించారు.కార్యక్రమంలో ఏఈ ముతిమ్,గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ,మాజీ సర్పంచ్ పి వెంకటరామిరెడ్డి,ఉప సర్పంచ్ ఇ హన్మంత్ గౌడ్,వార్డు మెంబర్ టి భాగ్యలక్ష్మి,జి పాండు,ఏ లక్ష్మయ్య,మాజీ ఉప సర్పంచ్,బిరామకృష్ణ,అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ జి చంద్రయ్య,బచ్చనొళ కృష్ణయ్య, గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు. వార్డుసభ్యులు, గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

